VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

70 2913

నంపుటి 18 సంచిక 265] విజయవాడ 30—12—1968 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	రు 58-00
6 నెలలకు	రు. 22-00	రు. 29-00
3 నెలలకు	రు. 11-25	రు. 14-50
నెలకు	రు. 3-75	రు. 5-00

బల్గేరియా ప్రధాని భారత్ పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబరు 29

భారతదేశంలో ఆరు రోజుల పర్యటన నిమిత్తం బల్గేరియా కమ్యూనిస్టు రిపబ్లిక్ ప్రధాని టోడోరోవిచ్ జనవరి 22 న ఇక్కడికి రానున్నారు.

జనవరి 24 న ఎర్రకోటవద్ద ఆయనకు పౌరసన్మానం ఏర్పాటు చేయబడింది. జనవరి 26 న రిపబ్లిక్ దినోత్సవాన్ని సందర్శిస్తారు. 27 ఉదయం స్వదేశం బయలుదేరుతారు.

బీరుట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఇజ్రాయిల్ దొంగదెబ్బ

అర్ధరాత్రి జరిగిన దాడిలో పన్నెండుకు పైగా ప్రయాణీకుల విమానాల విధ్వంసం

అమెరికా, లెబనాన్ ప్రభుత్వాల ఖండన

బీరుట్, డిసెంబరు 29

ఇజ్రాయిల్ హెలికాప్టర్లు రాత్రి లెబనాన్‌లోని బీరుట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై మెరుపు దాడిచేసి పన్నెండుకు పైగా అరబ్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలను ధ్వంసం చేశాయి. ఇజ్రాయిల్‌చేసిన ఈ ఘాతుకపు చర్యను అధికార బీరుట్ రేడియో ప్రకటించింది.

ఇజ్రాయిల్ దుశ్చర్యపట్ల లెబనాన్ ప్రభుత్వం ఐ. రా. స. భద్రతా సంఘానికి నిరసన తెలియచేయాలని నిశ్చయించింది. అమెరికా ఈదాడిని ఖండించింది.

గత గురువారం ఏథెన్స్ విమానాశ్రయంలో తమ విమానంపై దాడిచేసినందుకు ప్రతీకారంగా తమ హెలికాప్టర్లు యీ దాడి చేశాయని పెల్‌అవీవ్‌లో ఇజ్రాయిల్ సైనికాధికారులు ఒక ప్రకటనయిస్తూ తెలిపారు.

ఇజ్రాయిల్ జరిపిన ఈ ఘాతుక చర్య ఫలితంగా విమానాశ్రయంవద్ద పశ్చిమానియా విమాన కేంద్రాల వద్ద మంటలు లేచాయనీ, మంటలను అగ్నిమాపక దళాలు అర్పివేస్తున్నట్లు బీరుట్ రేడియో తెలిపింది.

భారత కాలమాన ప్రకారం శనివారం రాత్రి ఒంటి గంటకు (లెల్ల వారితే ఆదివారం అనగా) ఈ దాడి జరిగిందని ఈ రేడియో వెల్లడించింది.

ఇజ్రాయిల్ దాడి ఫలితంగా ఈ అంతర్జాతీయ విమానాశ్రయంలో పలు చోట్ల మంటలు లేచాయి.

విమానాశ్రయం ప్రధాన టెర్మినల్ మూసివేశారు. పోలీసులు, సైన్యాలు విమానాశ్రయం చుట్టూ పహరా యిస్తున్నాయి. ప్రమాద స్థలానికి సైన్యాలను, అగ్నిమాపక దళాలను వెంటనే తరలించారు.

విమానాశ్రయం ప్రధాన భవనంముందు ఒక పెద్ద మంట, పశ్చిమానియా విమానాల కేంగర్ల ముందు మరో పెద్ద మంట లేచాయి.

నష్టాల అంచనా

ఈ దాడిలో 8 విమానాలు నష్టపోవడం గానీ లేక పూర్తిగా ధ్వంసం గావటంగానీ జరిగినట్లు ఈజిప్టు పశ్చిమానియా వార్తా సంస్థ తెలియచేసినట్లు పశ్చిమానియా ఎయిర్ లైన్స్ ప్రతినిధి ఒకరు తెలియచేశారు.

ఇందులో ఒక బోయింగ్ విమానం, ఒక ఎ.ఎన్. 10, ఒక కార్వెల్లీ, ఒక పిస్కెంట్ కోమెట్లో కూడా వున్నాయి.

ఇవిగాక మరో రెండుటార్నుడో విమానాలు గూడా ధ్వంసం అయినట్లు భావింపబడుతున్నది.

లెబనాన్ ప్రక్కనేవున్న బ్రిటిష్ బరోవా ఎయిర్ వేస్ విమానానికి మాత్రం యెలాంటి నష్టం జరగలేదు.

ఇజ్రాయిల్ దళాలకు చెందిన వారు రెండు మూడు ఇజ్రాయిల్ హెలికాప్టర్లనుండి దిగి లెబనాన్ విమానాలపై దాడిచేశారనీ, ఒక్కొక్క దళంలో 10 మంది ఇజ్రాయిల్ సైనికులున్నారని పశ్చిమానియా వార్తాసంస్థ తెలిసింది.

లెబనాన్ టార్స్ - మెడిటరేనియల్

(మిగతా 2 వ పేజీలో)

350 లక్షల డాలర్ల నష్టం

బీరుట్ విమానాశ్రయంపై ఇజ్రాయిల్ దాడివల్ల

బీరుట్, డిసెంబరు 29

బీరుట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఇజ్రాయిల్ గత రాత్రి దాడిచేసిన ఫలితంగా 350 లక్షల డాలర్ల విలువ చేసే విమానాలు పూర్తిగా నష్టపోయాయని అరబ్ ఎయిర్ లైన్స్ అధ్యక్షులు షేక్ నజీల్ అలాముద్దీన్ నేడు ఒక ఎకటనలో తెలియ చేశారు.

ఎయిర్ లైన్స్ ఇంజనీరింగ్ కేంద్రానికి నష్టం జరుగలేదనీ, దాదుల మూలంగా విపరీత నష్టం జరిగినా మామూలుగా కొత్తగా ప్రకటించిన సమయాల ప్రకారం రవాణా జరుగుతోందని ఆయన తెలిపారు.

ప్రయాణాల పునరుద్ధరణ

దాడుల మూలంగా 10 గంటలపాటు రద్దు చేయబడిన ప్రయాణాలు నేటి ఉదయంనుంచి తిరిగి ప్రారంభమైనాయి.

దాడుల అనంతరం మొదట ఈ విమానాశ్రయంలో బొంబాయినుండి రోమ్‌కు వెళ్ళుతున్న ఏయిర్ ఇండియా బోయింగ్ విమానం దిగింది.

భద్రతా సంఘానికి నివేదించాలని నిర్ణయం

భద్రతా సంఘం సమావేశాన్ని వెంటనే సమావేశపర్చి ఇజ్రాయిల్ దాడులను నిరసన తెలపాలని నేడు లెబనాన్ నిర్ణయించింది.

ఈ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాల్సిందిగా భద్రతా సంఘాన్ని కోరాలని న్యూయార్క్‌లోని తమ ప్రతినిధికి లెబనాన్ తెలియజేసినట్లు అధికారిత్వ ప్రకటించ బడింది.

లెబనాన్‌కు అరబ్‌దేశాల సహకారం లభిస్తుందని ఇజ్రాయిల్‌నుండి నష్టపరిహారాన్ని రాబట్టేందుకు డిమాండ్ చేస్తామని జోర్డాన్‌రాజు హుస్సేన్ లెబనాన్ అధ్యక్షునికి హామీ యిచ్చారు.

భిలాయ్ వైర్ రాడ్ మిల్లు

లాంఛన పూర్వకంగా శ్రీ చావన్‌కు సమర్పణ

భిలాయ్ డిసెంబరు 29

భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీలోని వైర్‌రాడ్ మిల్లు (తీగెలను కడ్డీల రూపంలో అల్లేమిల్లు) విస్తరణ 25 లక్షల టన్నులమేరకు జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్రహోంశాఖమంత్రి శ్రీ వై. బి. చావన్‌కు సోవియట్ ఆర్థిక వ్యవహారాల అధికారి దానిని లాంఛనప్రాయంగా సమర్పించారు;

ఈ ఉత్సవం మిల్లుగేటు సమీపంలో జరిగింది.

సాలీనా 400000 టన్నుల ఉత్పాదక శక్తిగల ఈమిల్లు భిలాయ్ ఫ్యాక్టరీలో నాల్గవది, దీనికి రు. 86 కోట్లు ఖర్చు అయింది.

ఇది 1967 సెప్టెంబరు నుండే ఉత్పత్తిని ప్రారంభించింది. ఇంతవరకు 126000 టన్నుల వైర్‌రాడ్‌లను ఉత్పత్తి చేసింది.

వైర్‌రాడ్ నమూనాను శ్రీ చావన్‌కు సోవియట్ దౌత్యకార్యాలయం సమర్పించింది. దానిని స్వీకరిస్తూ శ్రీ చావన్ భిలాయ్ కేవలం ఉక్కు ఫ్యాక్టరీ మాత్రమేకాదనీ, భారత్ సోవియట్ మైత్రి, సహకారాలకు గుర్తు అని అన్నారు.

సహకారం మైత్రి ప్రాతిపదికపై సమీపభవిష్యత్తులో ఇనుప ఖనిజాన్ని నిర్మిస్తానని కీర్తిశేషులు నెహ్రూ కన్నకలలు ఈ మిల్లు 25 లక్షల టన్నుల దశపూరి అవటంతోనూ ఈ ప్రాజెక్టు ప్రగతికి ద్యోతక మౌతున్నాయని శ్రీ చావన్ అన్నారు.

భారత్‌కు బొగ్గు రవాణా నౌకలు

సరఫరాకు రుమేనియా అంగీకారం

హైదరాబాదు, డిసెంబరు 29

ఒక్కొక్కటి 14,000 డి. డబ్లియు, టన్నుల బొగ్గును తీసుకువెళ్ళే 10 ఓడలను నిర్మించి, 1971 - 1974 మధ్య కాలంలో భారతదేశానికి సరఫరా చేసేందుకు రుమేనియా అంగీకరించిందని అఖిల భారత హార్బరు బోర్డు అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ నరేంద్రసింగ్ మహీదా నిన్న యిక్కడ వెల్లడించారు.

అఖిలభారత హార్బరు బోర్డు 28 వ సమావేశంలో మాట్లాడుతూ యీ నౌకలకు సంబంధించిన సాంకేతిక అంశాలు ఖరీదు. తదితర వివరాలను గురించి భారత నౌకా నిర్మాణశాలలు రుమేనియన్ నౌకా నిర్మాణసంస్థలతో సంప్రదించి తేల్చుకుంటారని శ్రీ మహీదా చెప్పారు.

ఈ బొగ్గువాహక నౌకల రాకతో మన తీరనౌకాదళం అధునికమవుతుంది. ఈ బోర్డు సమావేశంలో శ్రీయుతులు యస్. చక్రవర్తి డాక్టర్ ఎ. రామస్వామిముదలియార్, ఎన్. గోపాలన్ నాయర్‌కూడ హాజరవుతున్నారు.

గత అయిదు మాసాల్లో భారతీయ నౌకా సంస్థల యజమానులు 6 లక్షల జి. ఆర్. టి. కలిగిన నౌకలకు కూడ ఆర్డరు చేశారనీ, దానికితోడు విశాఖపట్నం నౌకా నిర్మాణ సంస్థను ఆధునిక మొనర్చినందున అది ప్రస్తుతం తయారు చేస్తున్నట్లు 2 ఓడలను కాక సంవత్సరానికి 6 ఓడలను తయారు చేస్తుందనీ శ్రీ మహీదా చెప్పారు.

విశాఖ హార్బరు విస్తరణ

విశాఖపట్నం నౌకాశ్రయంలో ప్రస్తుతం గల సౌకర్యాలను పెంచి, పెద్దపెద్ద సరకు రవాణా ఓడలు, టాంకర్లు నిలిచేందుకు వీలుకల్పించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని శ్రీ మహీదా చెప్పారు.

ఓడలను ఆధునిక మొనర్చే విషయంలో బొంబాయిలో నౌకా నిర్మాణానికి సంబంధించిన ప్రతినిధుల సదస్సు చేసిన సూచనలను ప్రభుత్వం ఆమోదించాలని శ్రీ మహీదా విజ్ఞప్తి చేశారు.

కలకత్తాలో

వెయ్యిమంది కేంద్రోద్యోగుల నిరశన

పగసాధింపు చర్యలకు నిరసన

కలకత్తా డిసెంబరు 28

వెయ్యిమందికిపైగా కేంద్రప్రభుత్వ ఉద్యోగులు నేటి సాయంత్రం యిక్కడ 24 గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు.

సెప్టెంబరు 19 సమ్మెలో పాల్గొన్నందుకు కక్ష సాధింపదానికి తొలగించిన 500 మంది ఉద్యోగులను తిరిగి తీసుకోవాలనీ, మరో 400 మందికి యిచ్చిన నస్పెన్షన్ నోటీసులు ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేస్తూ యీ నిరాహారదీక్ష జరుపుతున్నారు.

ఈ విషయంలో తమ పలుకుబడి వుపయోగించవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ రాష్ట్ర గవర్నర్‌కు మెమోరాండం సమర్పించారు.

వినుకొండ తహశీల్దారు అరెస్టు; విడుదల

లంచం పుచ్చుకున్నందుకు

వినుకొండ, డిసెంబరు 29

గుంటూరుజిల్లా వినుకొండ తాలూకా తహశీల్దారు శ్రీ కె. ఎల్. బెన్నీ రు. 500 లంచం తీసుకుంటుండగా ఈ నెల 20 వ తేదీన విజయవాడ అవినీతి నిరోధక బ్యూరో డి. ఎస్. పి. శ్రీ నాగభూషణం, గుంటూరు సర్కిల్ అవినీతినిరోధక బ్యూరోకు చెందిన శ్రీ గోపాలాచారి తనిఖీదారులు పట్టుకుని అరెస్టు చేశారు.

తమురా రు. 3 వేల పూచీకత్తుపై తహశీల్దారును విడుదల చేశారు.

ఈ విషయంలో మధ్యవర్తులుగా విజయవాడ ఎగ్జిక్యూటివ్ హౌస్ ఇంజనీరు, విజయవాడ మున్సిపాలిటీ కార్యదర్శి వున్నట్లు తెలుస్తున్నది.

వినుకొండ తాలూకా పిచ్చికలపాలెంకు చెందిన శ్రీ వుంగ్రు వెంకటేశ్వర్లుకుమున్సబు ఉద్యోగం ఇప్పానని ఎరజూపి తహశీల్దారు ఈ లంచం పుచ్చుకున్నారు.

ఇజ్రాయిల్‌కు 50 అమెరికా యుద్ధ విమానాలు

వాషింగ్టన్‌లో ప్రభుత్వశాఖ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 29

50, యఫ్. 4రకం సూపర్ సానిక్ ఫాంటమ్ యుద్ధ విమానాలను ఇజ్రాయిల్ ప్రభుత్వానికి విక్రయించడానికి అమెరికాప్రభుత్వంసమ్మతించినట్లుప్రభుత్వశాఖ నిన్న ప్రకటించింది.

"ఈ విమానాలసరఫరా 1969 చివరిభాగం నుంచి ప్రారంభమై 1970 వరకు కొనసాగుతుంది" అని ప్రభుత్వశాఖ ప్రతినిధి రాబర్ట్ మెక్‌క్లోస్కీ చెప్పారు.

ఈ విషయమై "ఒప్పందం ఇటీవల వాషింగ్టన్‌లోకుదిరింది" అనిఆయన చెప్పారు.

ఈ విమానాల మొత్తం కొనుగోలు ఖరీదు 20 కోట్ల డాలర్లుగా అంచనా వేయబడింది. ఈ కొనుగోలు ఖరీదులో కొంత భాగాన్ని ఇజ్రాయిల్‌కు రుణంగా ఇవ్వబడుతుందని అధికారులు చెప్పారు అయితే వడ్డీరేటు ఎంతపుంటుందో వారు వెల్లడించలేదు

1967 మధ్యభాగంలో జరిగిన అరబ్, ఇజ్రాయిల్ యుద్ధానంతరం అరబ్ రాష్ట్రాలు ప్రత్యేకించి సంయుక్తఅరబ్ రిపబ్లిక్ సాయుధ సంపత్తిని పెంచుకున్నదని, వీటితో సమంగా ఇజ్రాయిల్‌ను సాయుధం చేయడమే ఈ ఒప్పందం యొక్క చారిత్రిక విధానమని అమెరికా అధికారులు చెప్పారని ఎ. పి. వార్తా సంస్థ తెలుపుకున్నది.

అరబ్‌ల ఖండన

కైరో, డిసెంబరు 29

50 ఫాంటమ్ విమానాలను అమెరికా, ఇజ్రాయిల్‌కు విక్రయించాలని నిర్ణయించడం

(మిగతా 3 వ పేజీలో)

లేబర్ ఇన్‌స్పెక్టర్ల అధికారాల పెంపు

కేంద్రం పరిశీలన

జలంధర్, డిసెంబరు 29

కార్మికునికి యజమాని నుండి రావలసిన చెల్లింపులను యిప్పించే అధికారం లేబర్ ఇన్‌స్పెక్టర్లకు యివ్వాలనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు ఇక్కడ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జై సుఖ్‌లాల్ హాథీ సంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్ మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ప్రతినిధుల 13వ వార్షిక మహాసభలో అన్నారు.

ఈ చర్య ఫలితంగా తమకురావలసిన చెల్లింపులను పొందేందుకు కార్మికుడు కోర్టుకు వెళ్ళవలసిన అవసరం తొలిగిపోతుందని ఆయన చెప్పారు.

శాసనసభలో రిజర్వు స్థానాలు

అఖిలభారత యాదవ మహాసభ డిమాండ్

హైదరాబాదు, డిసెంబరు 29

దేశంలోని యాదవ జనాభా నిష్పత్తి కనుగుణంగా వారికి శాసనసభల్లో సీట్లను రిజర్వు చేయాలని నేడు ఇక్కడ ముగిసిన అఖిల భారత 43 వ యాదవ మహాసభ డిమాండ్ చేసింది.

మొత్తం దేశంలోవున్న యాదవులమధ్య అనుసంధాన భావన హిందీని అభివృద్ధి చేయాలని సమావేశం అభిప్రాయ పడింది.

కొత్త అధ్యక్షునిగా శ్రీ మన్‌మోహన్ ఘోష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బిందేశ్వర ప్రసాద్ ఎన్నికైనారు.

ప్రణాళికలు మెక్‌నమారా సంచిలో వున్నాయా

శ్రీ భూపేష్ ప్రశ్న

న్యూఢిల్లీ, డిసెంబరు 29

నాల్గవ పంచవర్ష ప్రణాళిక రూపకల్పనపై నేడు రాజ్యసభలో కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా తీవ్రంగా విమర్శించారు.

అప్రోప్రియేషన్ బిల్లుపై జరుగుతున్న చర్చ సందర్భంగా ఆయన "అవి మెక్‌నమారా సంచిలో వున్నాయా" అని అధికార పక్షాన్ని ప్రశ్నించారు.

ముగ్గురు మూలవిరాట్టులైన ప్రధాని, ఉపప్రధాని, ప్రణాళికాసంఘం అధ్యక్షులు కమిషన్ సమావేశంపై ఏకాభిప్రాయం ఇదుర నప్పుడు ప్రణాళిక ఏ విధంగా వస్తుందని ఆయన అన్నారు.

వ్యవసాయ కార్మికుని ఘోర హత్య : చిత్రహింసల పాల్జేసి ఉరితీసిన వైనం

వరంగల్, డిసెంబరు 29

వరంగల్ తాలూకా నారాయణ గిరి వ్యవసాయ కార్మికుడు శ్రీ బాయన్న కొమరయ్యను ఈ నెల 5 వ తేదీన గూండాలు హత్య చేసి గ్రామానికి ఐదుమైళ్ళ దూరంలో వున్న మొక్క జొన్న చేనులో పారవేశారు.

60 సంవత్సరాలు గల ఈ వృద్ధ కార్మికుని ఈనెల 22 వ తేదీన కర్ర కొండా రెడ్డి మోటబిళ్ళ దూలం దొంగిలించాడని ఆరోపించి గ్రామచావడిలో విపరీతంగా కొట్టారు. తరువాత ఈ నెల 23 వ తేదీన మోటబలువు దొంగిలించాడనే దొంగతనం మోపి శ్రీ వల్లపు కృష్ణారెడ్డి అతనిని తన యింటికి బలవంతంగా తీసుకవెళ్ళారు. శ్రీ కృష్ణారెడ్డి తండ్రి గ్రామ మాలీ పటేలు కూడా.

ఈ ఘటనలు జరిగిన అనంతరం ఈ హత్య జరిగింది. అతని కండ్లలో యూపిడ్ పోసి కళ్ళు పోగొట్టారు. రెండు దవడలు విరగగొట్టారు. ఉరి తీసినట్లు మెడచుట్టూ గుర్తులు వున్నాయి

పోలీసులు 25 వ తేదీ సాయంత్రం వచ్చి కర్మాన్ని చేసుకొని 28 వ తేదీన శవాన్ని పోస్టు మార్టమ్‌కు పంపారు.

నేరస్తులను శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

విద్యుత్తును వాడే ప్రింటింగ్ సంస్థలకు ఫ్యాక్టరీ చట్టాలు

ప్రెస్‌వర్కర్స్ నాయకులు శ్రీ కృష్ణమూర్తి విమర్శ

వరంగల్, డిసెంబరు 28

విద్యుత్తును వినియోగిస్తున్న ప్రింటింగ్ పరిశ్రమకు ఫ్యాక్టరీచట్టాలను వర్తింపజేస్తూ తీసుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని వరంగల్ ప్రెస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎం. కృష్ణమూర్తి నేడు ఒక పత్రిక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.

నిర్ణయం చేసేముందు ప్రభుత్వం కార్మిక సలహా సంఘంతో సంప్రదించి వుండవలసిందనీ 1966 షాపుల ఎస్టాబిలిష్‌మెంటు చట్టం ప్రకారం పొందే సౌకర్యాలను ఈనిర్ణయం మూలంగా కార్మికులుకోల్పోతారని ఆయన తెలిపారు

కావున ప్రభుత్వం తన నిర్ణయాన్ని తిరిగి పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఫ్యాక్టరీ చట్టాల వర్తింపును వ్యతిరేకంగా ప్రెస్ వర్కర్స్ యూనియన్లు అన్నీ అందోళనచేయాలనీ యిందు నిమిత్తం రాష్ట్ర వ్యాపితంగా అనువరణీయమైన ఒక పథకాన్ని తయారుచేయాలనీ, ఈ చట్టాన్ని తొలగించాలని ప్రభుత్వానికి యూనియన్లు సమనిరసన తీర్మానాలను ఒత్తిగ్రామం ద్వారా పంపాలని ఆయన కోరారు.

కాంగ్రెస్‌కు పోటీగా అసమ్మతి వర్గీయులు

ముజఫర్‌పూర్, డిసెంబరు 28

బీహార్ పర్యంతర ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ టికెట్ లభించని సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలామంది యితరపార్టీల టికెట్లపై అధికార పక్షానికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్నారు.

జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ యదునందన్‌సింగ్. ఆనందిధాకుర్ (కాంగ్రెస్ నాయకుడు) హరిజన నాయకుడు శ్రీ రామ్‌గులాంచౌదరి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోటీ చేసేవారిలో ప్రముఖులు.

జనసంఘం, ఆర్. యస్. యస్. లు హిందూ మతోన్మాద విధానాలు

శ్రీ జయప్రకాశ్ నారాయణ తీవ్ర ఖండన

న్యూఢిల్లీ, డిసెంబరు 29

హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టుటమే ప్రధానంగా పెట్టుకున్న ఆర్. యస్. యస్‌ను సాంస్కృతిక సంఘంగా ఎంచటమూ, ఆ సంస్థపునాదిపై అభివృద్ధియైన జనసంఘాన్ని ఒక లౌకిక రాజకీయ పార్టీగా భావించడం అసందర్భమని నేడు సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ ఇక్కడ మతతత్వ వ్యతిరేక సదస్సులో మాట్లాడుతూ స్పష్టం చేశారు. ఇట్టి పార్టీలతో, సంస్థలతో రాజకీయ అధికారాన్ని పంచుకునేందుకు లౌకిక రాజకీయ పార్టీలు పొత్తుకలవడం గర్హనీయమని అన్నారు.

అఖిల భారత సాంప్రదాయికతా విరోధి కమిటీ రెండవ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ కన్న యిక్కడ సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈ విషయం చెప్పారు.

శ్రీ జయప్రకాశ్ ఇంకా ఇలా అన్నారు: మత విద్వేషాన్ని ప్రబోధించే ఆర్. యస్. యస్. తో తనకుగల దృఢసంబంధాలను ఛేదించుకున్నవాడుగాని జనసంఘాన్ను లౌకిక భావాలుగల రాజకీయ పార్టీగా పరిగణించేందుకు వీల్లేదు.

లౌకికశక్తుల పిరికితనాన్ని అసరాగా తీసుకొని, ఆర్. యస్. యస్. తన పురోగమనాన్ని విడిచి నేడు ముందుకు వస్తోంది ఈవిధంగా ఆర్. యస్. యస్. భారతీయ జనసంఘానికి వెనుకగల నిసలక్ష్యశక్తిగా, దాన్ని యివ్వవచ్చినట్లు అడించే శక్తిగా బయటపడింది

ఒక రాజకీయపార్టీకి సలహాలిస్తూ దాని ఎత్తుగడలను రూపొందించినంత కాలం ఆర్. యస్. యస్. ను సాంస్కృతిక సంస్థగా పరిగణించడం కూడ సాధ్యం కాదు.

భారతదేశం మంచినే కనుక ఆర్. యస్. యస్. తన దృష్టిలో ఉంచుకున్నట్లయితే సంకుచిత హిందూ మతోన్మాదసంస్థగా ఉండటం మాని విస్తృత ప్రాతిపదిక కలిగిన జాతీయ సంస్థగా రూపొందాలి. అన్ని కులాలకు, మతాలకు చెందిన యువకులను సభ్యులుగా జేర్చుకొని, వారికి శిక్షణను, క్రమ శిక్షణను కరవి సమైక్య భారత పౌరులుగా తీర్చిదిద్దాలని శ్రీ జయప్రకాశ్ సూచించారు.

అలా కాకుండా, ఆర్. యస్. యస్. ఇప్పటివలెనే ఒకకుమ్మసుహాదా తన కార్యక్రమాలను కొనసాగించినట్లయితే హిందూ ధర్మాన్నీ, జాతి పురోగమనాన్నీ అది నాశనం చేసినవవుతుంది.

మహమ్మదీయులతో మత విద్వేషాన్ని గురించి చెపుతూ, అది మహమ్మదీయులకే గాక, దేశానికే పెద్ద ముప్పుగా తయారవుతుందని ఆయన చెప్పారు.

(మిగతా 2 వ పేజీ

మైనారిటీ భాషల రక్షణకు సూచనలు

అంజుమన్ తరక్కీ ఉర్దూ సభలో విద్యామంత్రి ప్రసంగం

హైదరాబాద్, డిసెంబరు 29

మైనారిటీ భాషలు మాట్లాడేవారి రక్షణకు దేశ వ్యాపితంగా ఒకే రకమైన విధానాన్ని రూపొందించేందుకు ఇక్కడ వచ్చే జనవరి అరవ తేదీన ప్రారంభం కానున్న అఖిల భారత విద్యా సమితి సమావేశంలో చర్చింపబడుతుందని నేడు ఇక్కడ రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అంజుమన్ తరక్కీ ఉర్దూ 15 వ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి ఈ విషయాన్ని తెలిపారు.

సభకు మాజీ రాష్ట్ర మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ అధ్యక్షత వహించారు.

మైనారిటీ భాషలు మాట్లాడేవారి రక్షణ సమస్యను అన్ని రాష్ట్రాలు ఎదుర్కొంటున్నాయనీ దేశ వ్యాపితంగా ఇందునిమిత్తం ఒకే రకమైన విధానాలను రూపొందించాలని విద్యా సమితికి సూచించానని సూచనలు చేసేందుకు ఆ సమితి ఆమోదించిందని ఆయనచెప్పారు.

మిగతా రాష్ట్రాలకన్నా ఆంధ్రప్రదేశ్ మైనారిటీ భాషలకు ప్రాధాన్యత యిచ్చిందనీ కొన్ని పాఠశాలల్లో ఉర్దూతోపాటు మరాఠీ, కన్నడ, ఒరియా, తమిళం, భాషలద్వారా బోధన ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు.



శ్రీ సుందరయ్య తిరిగి ఎన్నిక

మార్క్సిస్టుపార్టీ కార్యదర్శిగా

కొచ్చిన్, డిసెంబరు 29

మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శిగా తిరిగి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ఎన్నికైనారు.

ఇక్కడ జరుగుతున్న మార్క్సిస్టుపార్టీ మహాసభ నేటితో ముగిసింది.

28 మంది సభ్యులుగల పార్టీ కేంద్ర కమిటీలో బడుగువు పాత సభ్యులను తొలగించాడు. ఇటువంటి వారిలో ఎన్నుకున్నారు. పొరిలో బ్యూరోలో మార్పేమీలేదు.

యు. పి. టీచర్లకు సంఘీభావంగా జనవరి 12 న

రాష్ట్ర రాజధానుల్లో సభలు, ప్రదర్శనలు

అఖిల భారత సెకండరీ టీచర్స్ ఫెడరేషన్ వార్షిక మహాసభ నిర్ణయం

పూనా, డిసెంబరు 29

ఉత్తరప్రదేశ్ అధ్యాపకుల సమ్మెకు బలపరుస్తూ అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వచ్చే జనవరి 12 వ తేదీన ప్రదర్శనలు, సభలు జరుపాలని నేడు ఇక్కడ అఖిల భారత సెకండరీ అధ్యాపకుల ఫెడరేషన్ వార్షిక మహాసభ నిర్ణయించింది.

మూడు రోజులుగా జరుగుతున్న యీ మహాసభ నేడు ముగిసింది. ఉత్తర ప్రదేశ్ అధ్యాపకులు గత 28 రోజులుగా తమ డిమాండ్ల సాధన నిమిత్తం సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

మొత్తం దేశంలోవున్న 350000 సెకండరీ టీచర్లలో 250000 మంది ఈ ఫెడరేషన్ సభ్యత్వము కల్గి వున్నారు.

ఉత్తర ప్రదేశ్ టీచర్లపట్ల అనుసరిస్తున్న పోలీసు విధానాలను ఫెడరేషన్ తమ తీవ్ర నిరసన తెలిపేందుకు ప్రధాని, కేంద్ర విద్యాశాఖ

(మిగతా 2 వ పేజీలో)

విశాలాంధ్ర

1968, డిశంబరు 30 సోమవారం

ఇజ్రాయిల్‌కు అమెరికా మద్దతు

ఇజ్రాయిల్‌కు 50 సూపర్‌సానిక్ ఫాంటం జెట్ విమానాలను అమ్మటానికి అమెరికా అంగీకరించటం పశ్చిమాసియాలో ఉద్రిక్తతను రెచ్చగొట్టే ప్రమాదకరమైన చర్య.

ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు సోవియట్ ఆయుధాలిస్తున్నది గనుక, అందుకు ప్రతిగా తాము ఇజ్రాయిల్‌కు సాయం చేస్తున్నామని అమెరికా అధికారులు ప్రకటించటం మరీ విడ్డూరం

ఏమంటే గత సంవత్సరం జూన్‌లో ఐక్య అరబ్‌రిపబ్లిక్‌పైన, జోర్డాన్‌పైన అకస్మికదాడిచేసి దురాక్రమణదారుగా నిరూపణ ఐనది ఇజ్రాయిల్. ఆ దాడికి గురిఅయిన ఐక్యఅరబ్‌రిపబ్లిక్‌కూ, జోర్డాన్‌కూ ఆత్మరక్షణకుగాను సోవియట్ ఆయుధాల నిస్తున్నమాట నిజం.

దురాక్రమణకు గురైన దేశానికి ఆయుధాలివ్వడం, దురాక్రమణదారునికి ఆయుధాలివ్వడం రెండూ ఒకటేనంటూ పోటీపెట్టడంలోనే అమెరికా దుశ్చింత స్పష్టంగా కనిపిస్తున్నది.

భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు ఏ విధంగా అమెరికా ఆయుధాల నిస్తున్నదో, అదే విధంగా అరబ్ రాజ్యాలకు వ్యతిరేకంగా, ఇజ్రాయిల్‌కు కూడా ఆయుధాల నిస్తున్నది దురాక్రమణదారులకు వత్తాసిస్తున్నది.

అమెరికా మద్దతే లేకపోతే, ఈ పాటికి పశ్చిమాసియా సంక్షోభం పరిష్కారమై ఉండేది.

1967 జూన్‌లో అరబ్ రాజ్యాలపై ఇజ్రాయిల్ దురాక్రమణ జరపడంతో పశ్చిమాసియాలో సంక్షోభ పరిస్థితు లేర్పడ్డాయి.

తిరిగి అక్కడ మామూలు పరిస్థితులేర్పడాలంటే, ఆక్రమిత ప్రాంతాలను, ఇజ్రాయిల్ ఖాళీ చేయాలని భద్రతాసంఘం తీర్మానించింది. అయినా ఆ తీర్మానాన్ని ఇజ్రాయిల్ ఖాతరు చేయటంలేదు. భద్రతా సమితిలో ప్రతి సందర్భంలోనూ, అమెరికా ఇజ్రాయిల్ పక్షం వహిస్తూ, దురాక్రమణ ధోరణినిబలపరుస్తున్నందు వలననే, ఇజ్రాయిల్ ఇంతటి తలబిరుసు ధోరణి ప్రదర్శిస్తున్నది.

భద్రతా సంఘ తీర్మానాన్ని ఖాతరు చేయకపోగా, ఇజ్రాయిల్ తిరిగి పదేపదే కవ్వింపు చర్యలు సాగిస్తున్నది. ఎన్నోసార్లు కాల్పుల విరమణ ఒప్పందాలను ఉల్లంఘించింది. తాజా వార్తలననుసరించి, లెబనాన్ రాజధాని బీరుట్ విమానాశ్రయంపై దాడి చేసింది.

ఇంతగా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్న ఇజ్రాయిల్‌కు అమెరికా అత్యాధునిక యుద్ధ విమానాలు అమ్మటం అంటే, అగ్నికి ఆజ్యం పోయటమే.

ఆక్రమిత ప్రాంతాలనుండి ఇజ్రాయిల్ వైదొలగితే, పశ్చిమాసియా సమస్య కొంత రాజకీయ పరిష్కారం సాధించవచ్చునని ఐక్య అరబ్ రిపబ్లిక్ పదే పదే స్పష్టం చేస్తున్నది. అట్టి రాజకీయ పరిష్కార సాధనకై సోవియట్ తన సర్వశక్తులనూ కేంద్రీకరించి కృషి చేస్తున్నది.

ఈ శాంతి కృషికి విఘాతం కల్పించడానికే అమెరికా ఇజ్రాయిల్‌కు సైనిక సరఫరాలు అందజేస్తున్నట్లు తోస్తున్నది,

ఇట్టి దుస్సాహసిక విధానాలు పశ్చిమాసియాలో తిరిగి మారణహోమానికి త్రోవతీసినా ఆశ్చర్యంలేదు. అరబ్ రాజ్యాలు సైనికంగా బలహీన పడ్డాయనే భ్రమతో ఇట్టి దుశ్చర్యలకు దిగుతున్న ఇజ్రాయిల్‌కు, అందుకు వత్తాసిస్తున్న అమెరికాకు ఈ ప్రమాదకరమైన జూదంలో శృంగభంగం తప్పదు.

నూతన పరిశ్రమలకు అధిక ఆర్థిక సాయం

రిజర్వుబ్యాంకు గవర్నర్ ఎల్. కె. ఝా వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 29

నూతన పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని అధికం చేయడానికి దేశంలోని వివిన్న ప్రాంతాలలో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు తన శాఖలను నెలకొల్పనున్నదని రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా నిన్న ఇక్కడ చెప్పారు.

పారిశ్రామిక పెట్టుబడులకు క్రొత్త ప్రాంతాలను కనుగొనుటలో కృషి చేయవలసిందిగా పారిశ్రామిక బ్యాంకులకు, విశ్వవిద్యాలయాలకు, పరిశ్రమల - వాణిజ్య మండలి, తదితర సంస్థలకు శ్రీ ఝా విజ్ఞప్తి చేశారు! ఇండియన్ ఎకనామిక్ కాన్ఫరెన్సు ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయనపై విజ్ఞప్తి చేశారు.

పారిశ్రామికాభివృద్ధికో మందకొడితనం వున్నట్లయితే అది ఆర్థిక సహాయం కొరతవలన కాదని. కొన్ని రంగాలలో పారిశ్రామిక ఉత్పత్తులనుగిరాకీలేకపోడమే అందుకుకారణమన్నారు. క్రొత్త యజమానులను ఇది నిరుత్సాహ పరుస్తున్నందున బ్యాంకింగ్ సంస్థలచే రుణాల విస్తరణ, క్రొత్తప్రాంతాలు కనుగొనడం అవసరమని ఆయన చెప్పారు.

పారిశ్రామికాభివృద్ధి బ్యాంకుద్వారా రుణాలను అందజేయుటద్వారా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని అందజేయుటలో నిర్దయాత్మక శ్రద్ధ తీసుకోవలసిందిగా శ్రీ ఝా స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌కు కోరారు. క్రొత్తగా రంగంలోనికి వచ్చేవారు భారత దేశంలో తయారయిన యంత్రాలను రుణం రూపంలో పొందగలరన్నారు.

మండెంకార్ గ్రామంపై గిరిజనుల దాడి

పార్వతీపురం తాలూకాలో

హైదరాబాద్, డిసెంబరు 29

శ్రీకాకుళంజిల్లాలోని మండెంకార్ గ్రామంలో గత శుక్రవారంనాడు వెయ్యి మందికి పైగా గిరిజనులు ఒక భూస్వామి యిల్లు, రెండు దుకాణాలపై దాడి చేసి, లూటీచేసినట్లు నేటి ఉదయం యిక్కడికి అందిన పోలీసు వర్తమానం తెలుపుతున్నది.

ఆ గిరిజనులు ఉగ్రవాదుల నాయకత్వాన దాడిచేశారు. పోలీసు బృందంపై కాల్పులు జరిపారని ఆ పోలీసు వర్తమానం తెలుపుతున్నది.

పోలీసులు కాల్పులను త్రిప్పికొట్టారు. పోలీసు లెవరూ గాయపడలేదు. గిరిజనులు కొండలలోనికి పారిపోయారని ఆ వార్త తెలియజేస్తున్నది.

8 రోజులలో పోలీసులపై దాడి చేయడం ఇది రెండవ సారియం. డిసెంబరు 20న పులిబట్టి కొండల చేరువలో గిరిజనులు కాల్పులు జరిపారు.

గిరిజనులు రాళ్ళ దాడితో తుపాకులు, గొడ్డళ్లు, కర్రలు ఇవి అయుధాలతో వచ్చి రు. 20 వేల విలువ చేసే లవంగాలు దోచుకెళ్ళారని పోలీసు వర్తమానం తెలుపుతున్నది.

'క్రిస్టియన్‌స్థాన్' ప్రమాదం

కేంద్రమంత్రి హెచ్చరిక

అనంతపూర్, డిసెంబర్ 28

హరిజనులను క్రైస్తవులుగా మార్చే విధానం కొనసాగినట్లయితే, 10, 15 సంవత్సరాలలో "క్రిస్టియన్‌స్థాన్" ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను భారతదేశం ఎదుర్కొన వలసివస్తుందని కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ జగజీవన్‌రామ్ హెచ్చరించారు.

19 వ అఖిలభారత దళితవర్గాల సంఘ మహాసభలో ప్రసంగిస్తూ యిటీవలి కాలంలో మిషనరీలు, హరిజనులను క్రైస్తవులుగా మార్చే పద్ధతులను అనుసరించటాన్ని గమనించటం జరిగిందని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు. ఈ విధంగా మార్పుటం వలన త్వరలో జాతీయసమస్య ఒకటి ఏర్పడు తుందని అన్నారు.

హరిజనులు అయినందువలననే భారత దేశంలో అనేక ప్రాంతాలలో హత్యలు చేయటం, హింసించటం జరుగుతున్నదని అన్నారు. 20 వ శతాబ్దంలో కూడ భారత దేశంలో అస్పృశ్యత వున్నందుకు సిగ్గుపడ వలసి వున్నదని ఆయన అన్నారు. భారత జాతి మొత్తం ఒకటిగా మారేందుకు దళిత వర్గాలు "విముక్తి పోరాటాన్ని "జరపాలని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు.

కమ్యూనిస్టులు, ఇంకా యితర శక్తులు హరిజనులను తప్పుదోవన పట్టిస్తున్నాయని మహాసభను ప్రారంభిస్తూ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప అరోపించారు. కాంగ్రెసు, షెడ్యూలు కులాలకు న్యాయం జరిపించేందుకు కృషిచేస్తుందని శ్రీ నిజలింగప్పస్వోత్కర్షగావెల్పుకున్నారు. హిందూ సమాజంలోవున్న దురదృష్టకరమైన విధానాలను తొలగించేందుకు కాంగ్రెసుపార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో రు. 24 కోట్ల లోటు

కలకత్తా, డిసెంబరు 28

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రు. 24 కోట్ల లోటులో నిర్వహింపబడుతున్నట్లు ఒక అధికార ప్రతినిధి నేటికక్కడ చెప్పాడు.

ప్రభుత్వ ఖజానా చాలా దుస్థితిలో వుందని ఆయన అన్నారు.

గ్రాంట్లరూపంలోనూ, కేంద్ర పన్నులు, డ్యూటీల రూపంలో బెంగాల్‌కు రు. 125కోట్లు లభిస్తున్నది. అప్పటికి మరో రు. 12 కోట్లు లోటుపుంటుంది.

కేసుల విరమణకు శ్రీ చావన్‌కు విజ్ఞప్తి

18 మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులచే

న్యూఢిల్లీ, డిసెంబరు 28

కేంద్ర ఉద్యోగుల సమ్మెలో పాల్గొన్న ముఖ్యకార్యకర్తలపై నున్న సస్పెన్షన్ ఉత్తర్వులను, కేసులను నూతన సంవత్సరాది సందర్భంగా ఉపసంహరించడానికి ఉత్తర్వు చేసి సమ్మె అనంతరం నెలకొన్న పరిస్థితిని మామూలు స్థితికి తీసుకరావాలనిహోం మంత్రి శ్రీ చావన్‌కు 18 మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు నేడొక లేఖలో ఒక విజ్ఞప్తి చేశారు.

ఈ లేఖపై సంతకాలు చేసిన వారిలో శ్రీయుతులు చంద్రశేఖర్, మోహన్‌ధారియా, కృష్ణకాంత్, శీలభద్రయాజీ, భార్గవా, అక్బర్ అలీఖాన్, అర్జున అరోరాలు వున్నారు.

సమ్మె అనంతరం ఏర్పడిన పరిస్థితిని యింకా మామూలు స్థితికి తీసుకరావడానికి హింసాత్మక పద్ధతులలో పాల్గొన్న వారిపై మినహా, మిగతా ఉద్యోగులపై కేసులను సస్పెన్షన్ ఉత్తర్వులను ఉపసంహరించి సర్వీసులో ఏ విధమైన కోత లేకుండా తిరిగి వారిని ఉద్యోగాలలో పెట్టాలని ఆ లేఖలో కోరారు.

ఈ పద్ధతివలన ఉద్యోగులు, ప్రభుత్వం మధ్య సత్సంబంధాలు నెలకొంటాయని అన్నారు.

అల్జీరియా-సోవియట్ వాణిజ్య ఒప్పందం

అల్జీర్స్, డిసెంబరు 29

1969 లో ప్రస్తుత సంవత్సరానికి రెట్టింపు వాణిజ్యానికి వీలుకలిగిస్తున్న సప్తవర్ష వాణిజ్య ఒప్పందంపై అల్జీరియా సోవియట్ యూనియన్‌లు నిన్న ఇక్కడ సంతకాలు చేశాయి.

ఈ ఒప్పందానుసారం 1969 లో ఉభయ దేశాల మధ్య వాణిజ్యం 11 కోట్ల డాలర్లకు పెరుగుతుంది అల్జీరియా ద్రాక్ష సారాను, పెట్రోలియమును రష్యాకు ఎగుమతి చేస్తోంది. సోవియట్ నుండి టాంకర్లను, విమానాలను, విద్యుత్ యంత్రాలను, సాంకేతిక సహాయాన్ని దిగుమతి చేసుకుంటుంది.

విద్యాధిక నిరుద్యోగులకు బంజరుభూములు

తిరుపతి వ్యవసాయ కళాశాల భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ ఉపరాష్ట్రపతి సలహా

తిరుపతి, డిసెంబరు 29

విశాలమైన భూ ఖండాలను సాగులోకి తీసుకురావాలనీ, అధికాహారోత్పత్తిని సాధించి, దేశం నుండి కరువును పారద్రోలడానికి మేజర్, మైనర్ నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యత నివ్వాలనీ, నిరుద్యోగ పట్టభద్రులకు సాగుకు లాయకైన భూములను మంజూరు చెయ్యాలనీ, వ్యవసాయాన్ని అధునికమొనర్చాలనీ ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న యిక్కడ చెప్పారు.

రు 25 లక్షలు వ్యయంచేసి నిర్మించిన శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల భవనానికి నిన్న ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ గిరి పైవిషయం చెప్పారు.

ఒకనాడు స్వాతంత్ర్య పోరాటంలో విశిష్టపాత్రను వహించిన భారతస్త్రీలు నేడు జాతిని పునర్నిర్మాణ కార్యక్రమంలోకూడ ప్రముఖపాత్రను వహించాలనీ, జాతి భవిష్యత్తును రూపు దిద్దేదుకుగాను కేంద్ర మంత్రివర్గంలో నగానికి సగంమంది స్త్రీలు ఉండాలని తాను కోరుతున్నాననీ ఉపరాష్ట్రపతి శ్రీ గిరి చెప్పారు.

గాంధీజీ ఎత్తిపాదించిన గ్రామీణ సహకార సంస్థల నిర్మాణానికి పూనుకోవాలని శ్రీ గిరి సూచించారు. 100 కుటుంబాలుగల ఒక్కొక్క గ్రామానికి సాగుకు లాయకైన 1200 యకరాల భూమి ఉండాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సౌష్టవంగా రూపొందించాలని శ్రీ గిరి చెప్పారు.

వ్యావసాయిక విశ్వవిద్యాలయాల ఆవశ్యకత భారతదేశానికి అధికంగా ఉందనీ, యీ భావాన్ని మనం అమెరికానుండి గ్రహించామనీ ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం తిరుపతిలో మరో వ్యవసాయ కళాశాల ఎందుకని వాదించిందనీ, కష్టంమీద దాన్ని సాధించామనీ వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చెప్పారు.

పూర్వం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉండగా వెంకటేశ్వర విశ్వవిద్యాలయం దేందుకని కొందరు వాదించారు. అప్పట్లో మనం శ్రీ టంగుటూరి ప్రకాశంగారిని ఒప్పించి వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని

కె. ఎల్. రావుచే తుపాను బాధిత ప్రాంతాల సందర్శన

సోంపేట, డిసెంబరు 29

కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న శ్రీకాకుళంజిల్లా ఇచ్ఛాపురం, సోంపేట తాలూకాలలోని తుపాను బాధిత ప్రాంతాలను సందర్శించారు.

ఆయనతోపాటు రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న, శాసన సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు, ఇచ్ఛాపురం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ బెందాలం వెంకటేశంశర్మ, గొనసపట్టుగ పంచాయతీ సర్పంచ్ బొడ్డా కృష్ణమూర్తి తదితరులు వున్నారు.

గొనమరికడ్డ, పీలంట్టి ఎత్తవాల స్థలాలను కూడా వారు తనిఖీ చేశారు. గత 50 సంవత్సరాలుగా ప్రజలు ఆందోళనచేస్తున్న ఈ పథకాలను తక్షణం తుపాను బాధితులకు సహాయ కార్యక్రమాలు క్రింద తీసుకొనడానికి డాక్టరు రావు అంగీకరించారు.

472 సరిహద్దు పటాల తయారు

పాకిస్తాన్-బెంగాల్ సరిహద్దు సమస్యపై

కలకత్తా, డిసెంబరు 28

తూర్పుపాకిస్తాన్ - పశ్చిమబెంగాల్ మధ్య సరిహద్దును నిర్ణయించేందుకు తయారుచేయ వలసిన 593 ఎటాలుగాను ధారత పాకిస్తాన్ అధికారులు 472 ఎటాలను పూర్తి చేశారు. రెండు రోజులపాటు ఉభయదేశాల మధ్య జరుగుతున్న సమావేశం నేడిక్కడ ముగిసింది. 1948 మైళ్ళ సరిహద్దుగాను 98 మైళ్ళ సరిహద్దును పటాలు తయారు చేయవలసి వుంది

వచ్చే సమావేశం దాకాలో మార్చి 17 18 తేదీలలో జరుగుతుంది.

తృష్ణాజిల్లా

రెండవ పంటకు అదనంగా 50 వేల యకరాలకు నీరు

విజయవాడ, డిసెంబర్ 27

కృష్ణాజిల్లాలోని ఇందులూరు, దివి, గుడివాడ, తేళ్ళపూరు, గన్నవరం తాలూకాలలో రెండవ పంట వేసేందుకు మరొక 50,000 యకరాలకు నీరు సరఫరా చేయబడుతుంది.

2 41, 452 యకరాలకు నీరు సరఫరా చేస్తామని ఇంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే. ఈ తాలూకాలలో మొత్తం 291, 452 యకరాలకు రెండవపంటనీరు సరఫరా చేయటం జరుగుతుంది. కృష్ణలో పరిమితిగా నీరు వున్నప్పటికీ, సాధ్యమైనంత ఎక్కువగా దాన్యాలను ఎండించాలనే ఉద్దేశంతో రెండు దఫాలుగా నీరు సరఫరా చేయడం జరుగుతుంది.

రు. 111 లక్షల వస్తువుల స్వాధీనం

గత నెలలో కస్టమ్స్ అధికారులచే

న్యూఢిల్లీ, డిసెంబరు 29

గత నవంబరు నెలలో కస్టమ్స్ అధికారులు రు. 110.87 లక్షల విలువ గల దొంగ వస్తువులను జప్తు చేసుకున్నారు.

ఇందులో జప్తు చేసుకుండిన బంగారం విలువ అంతర్జాతీయ రహస్య ప్రకారం రు. 23 31 లక్షలు వుంటుంది.

గత సంవత్సరం నవంబరు నెలలో రు. 219 56 లక్షల విలువగల వస్తువులను ఈ శాఖ స్వాధీనం చేసుకున్నది అందులో బంగారం విలువ రు. 64 68 లక్షలు వుంటుంది.

జయప్రకాష్ ఖండన

(1 వ పేజీ తరువాయి)

తోందని శ్రీ జయప్రకాశ్ హెచ్చరించారు.

ముఖ్యంగా జమాయత్-ఎ- ఇస్లామీ మొదలైన ముస్లింసంస్థలు లౌకిక రాజ్యమైన భారతదేశంలో మహమ్మదీయుల జీవితం దుర్భరంగా ఉన్నట్లుగా చిత్రిస్తున్నాయనీ, అన్ని జీవిత రంగాల్లోనూ, ముఖ్యంగా రాజకీయ రంగంలో మత ప్రాతిపదికపై ముస్లిములందరినీ సమైక్య మొనర్చేందుకు ప్రయత్నిస్తున్నాయని శ్రీజయప్రకాశ్ అన్నారు.

భారతదేశ చరిత్రను హిందూ చరిత్రగా చిత్రించేవాడు హిందూ ధర్మానికీ, హిందువులకూ బద్ధ వ్యతిరేకులనికూడా శ్రీజయప్రకాశ్ అన్నారు.

మతంలో మతతత్వంలేదని తన ఉద్దేశం కాదనీ, మత విద్వేషాన్ని ప్రోత్సహించేది సరైన మతం కాదనే తన ఉద్దేశమనీ శ్రీ జయప్రకాశ్ అన్నారు

భారతదేశంలో అనేక మతాలున్నాయి. వాటన్నింటికీ వాటి వాటి మత తత్వాలున్నాయి అయితే, వాటన్నింటిలోనూ హిందూ మత తత్వం మరింత ప్రమాదకరమైంది.

భారతదేశ జనాభాలో హిందువుల అత్యధిక సంఖ్యాధిక్యం కావడం, హిందూ మత తత్వాన్ని భారత జాతీయతగా చలామణీ చెయ్యడానికి, అందుకు వ్యతిరేకులందరిని జాతీయ వ్యతిరేకులుగా చిత్రించడానికి వీలుండటమే యిందుకు కారణం అని శ్రీ జయప్రకాశ్ చెప్పారు.

ఏ మతాన్ని ఉద్ధరిస్తున్నామని చెప్తున్నారో ఆ మతానికే హిందూ మతతత్వవాదులు ప్రమాదం తెచ్చిపెడుతున్నారు. హిందూమత తత్వాన్ని రెచ్చగొట్టి, ఆ ఉన్మాదాన్ని రాజకీయ రథానికి ముడిపెట్టడం ద్వారా వారీ ప్రమాదం తెస్తున్నారు. హిందూ సమాజంలో మార్పురావాలి. అంటరానితనం, కొన్ని కులాలు మరికొన్ని కులాలకు వ్యతిరేకంగా, అంటరాని కులాలు అన్నికులాలకు వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటాలు ప్రబలంగా ఉన్నాయని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

శ్రీ సంజీవయ్య ప్రారంభోపన్యాసం

దేశంలో అనైక్యత సృష్టికి బాధ్యత మతతత్వశక్తులదని కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య అంతకుముందు సదస్సులో ప్రారంభోపన్యాసం చేస్తూ అన్నారు.

దేశభద్రతకు ప్రమాదంకలిగించే విచ్ఛిన్నకర శక్తులకు మతశక్తులు ప్రోద్బలమిస్తున్నాయని ఆయన విమర్శించారు.

దేశంలో సమైక్యతను, ఆర్థిక సౌభాగ్యాన్ని సాధించడానికి గాను అన్ని విధాల ఐక్యతను పెంపొందించాలని ఆయన ప్రకటించారు.

రెండురోజులపాటు జరిగే ఈ సదస్సు ప్రారంభ సమావేశంలో మతతత్వ వ్యతిరేక కమిటీ కన్వీనరు శ్రీమతి సుభద్రాజోషీతో సహా శ్రీయుతులు పాలూరాంమిర్జా రాజేశ్వరరావు (భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి), ఎ. యస్. ముల్లా శివరణగుప్తా(పార్లమెంటుసభ్యులు) ప్రసంగించారు.

రాష్ట్రపతి, ప్రధాని సందేశాలు

సదస్సు విజయవంతంకావాలని కాంక్షిస్తూ రాష్ట్రపతి డా. జాకీర్‌హుసేన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్, కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాదిక్, లోక్‌సభ స్పీకరు శ్రీ సంజీవరెడ్డి, కేంద్ర కార్మికమంత్రి శ్రీ జె. యస్. హాథీ తదితరులు సందేశాలు పంపించారు.

వివిధ మతాలకు చెందిన 300 మందికి పైగా ప్రతినిధులు దేశమంతటి నుండి ఈ సదస్సులో పాల్గొన్నారు.

అయూబ్ వ్యతిరేక ప్రదర్శనలు

రావల్పిండి, డిసెంబరు 28

పశ్చిమ పాకిస్తాన్‌లోని మరో మూడు నగరాలలో నిన్న అయూబ్ ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి మరు నాయకులు, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు యీ ప్రదర్శనలలో పాల్గొన్నారు.

గత బుధవారం జరిగిన సంఘర్షణలను పురస్కరించుకొని పెషావర్‌లో 20 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

4 వ ప్రణాళికలో ఎరువుల సమృద్ధి సాధనకై పెట్టుబడి

ఫ్యాక్టరీల నిర్మాణం, ఉత్పత్తి పంపిణీకి రు. 2420 కోట్లు అవసరమని అంచనా

న్యూఢిల్లీ, డిసెంబరు 29

రానున్న ఐదు సంవత్సరాలల్లో మన దేశం ఎరువుల విషయంలో స్వయం సంమృద్ధతను సాధించాలంటే ఎరువుల పరిశ్రమపై రు. 1420 కోట్ల పెట్టుబడి పెట్టవలసి వుంటుందని భారత ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అంచనా వేసింది.

ఫ్యాక్టరీలు ఉత్పత్తిని ప్రారంభించిన తరువాత 1973 - 74 నాటికి పై పెట్టుబడులతో పాటు మార్కెటింగ్ సౌకర్యాల నిమిత్తం రు. 1000 కోట్లు అప్పులు యివ్వవలసివుంటుంది.

ఇందులోనుండి రు. 1200 కోట్లను నైట్రోజన్ ఎరువులు తయారుచేసే ఫ్యాక్టరీ నిర్మాణంపై, మిగతా రు 220కోట్లు ఫాస్ఫేట్ ఎరువుల తయారీ ఫ్యాక్టరీపై ఖర్చు చేయవలసివుంటుంది.

ఈ విధంగా ఎరువుల విషయంలో స్వయం సమృద్ధి సాధించాలంటే మొత్తం రు.2420కోట్లు కావలసి వుంటుంది. అన్నీ సకాలంలో జరిగి ఫ్యాక్టరీల నిర్మాణం అనుకున్న ప్రకారం మూడు నాలుగుసంవత్సరాల్లో పూర్తి అయిన పక్షంలో ఎరువుల విషయంలో నాల్గవ ప్రణాళిక కాలంలో స్వయం సమృద్ధతను సాధించవగ్గుతామని ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అంచనావేసింది.

1973_74 నాటికి 48 లక్షలటన్నుల నత్రజని ఎరువులు, 24 లక్షలటన్నుల ఫాస్ఫేట్ ఎరువులు అవసర మౌతాయనే అంచనాపై ఈ లెక్కలు కట్టబడినాయి. 4 లక్షల టన్నుల పొటాష్ ఎరువులు మాత్రం విదేశాలనుండి దిగుమతి చేసుకోవలసి వుంటుంది.

వ్యవసాయఅభివృద్ధిరేటు 5 శాతం ప్రాతిపదికపై ఎరువుల వినియోగం యింత మొత్తంలో వుంటుందని అంచనావేయబడింది.

కేరళలో రు. 300 కోట్లతో మత్స్యాభివృద్ధిపథకం

పాల్ఘాట్, డిసెంబరు 28

కేరళలో 300 కోట్ల రూపాయలతో 20 సంవత్సరాలలో అమలుపర్చబడే మత్స్యాభివృద్ధి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసింది కేరళ మత్స్య శాఖామంత్రి నిన్న చెప్పారు. ఇక్కడకు 60 మైళ్ళ దూరంలో పొనాని వద్ద పూల్లూబతా ఆయన పై విధంగా చెప్పారు.

టీచర్ల సమ్మె నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

మంత్రి, ఉత్తరప్రదేశ్ గవర్నర్ వద్దకు ప్రతినిధి వర్గాన్ని పంపాలని ఈ సదస్సు తీర్మానించింది

ప్రతినిధివర్గం ద్వారా సమస్యలు పరిష్కారం కానిపక్షంలో ఫెడరేషన్ సాధారణ సమితి సమావేశం లక్నోలో ఏర్పాటు చేసి కార్యాచరణకు పథకం తయారు చేయబడుతుంది.

ఇజ్రాయిల్ దాడి

(1 వ పేజీ తరువాయి)

లైన్‌కు చెందిన పెట్రోలియం టాంకుల మీద గూడా వీరు దాడిచేసినట్లు ఈ వార్తా సంస్థ తెలిపింది.

ప్రత్యక్షతధనం

ఒక హెలికాప్టర్ విమానాశ్రయంమీద ఎగురుతూపోయినవెంటనే ఒక ప్రేలుడు సంభవించిందని, అలాగే ఆ హెలికాప్టర్, వెనుక మరోహెలికాప్టర్ తిరిగి విమానాశ్రయం మీద ఎగరటంతో మరొకప్రేలుడు సంభవించిందనీ యీ రెండుప్రేలుళ్ళ తరువాతమరొకప్రేలుడు సంభవించిందని ఇజ్రాయిల్ దాడిని ప్రత్యక్షంగా చూసిన ఒకరు తెలియచేశారు.

"హెలికాప్టర్ల నుండి మండుతున్న వస్తువులు పడడం నేను చూశాను" అని ఆయన తెలియచేశారు

ఇజ్రాయిల్ హెలికాప్టర్లు నైరుతిదిశ నుండి లైట్లులేకుండా వచ్చాయనీ, ఆ హెలికాప్టర్లు లెబనాన్ విమానదళాల హెలికాప్టర్లు అని విమానాశ్రయ అధికారులు పొరపాటుబడ్డారని అన్నారు.

విమానాశ్రయంపై హెలికాప్టర్ల హెచ్చరికగా కాల్పులు జరిపామనీ, తరువాత జెడ్డా పౌరవిమానాలకు బయలుదేరనున్న ఎత్తి మానియా ఎయిర్ లైన్స్ బోయింగ్ విమానం నుండి 86 మంది ప్రయాణీకులు బయటికి వచ్చారని ఎత్తిమానియావార్తాసంస్థతెలిపింది.

ఇజ్రాయిల్ సైనికాధికారుల కథనం

బీరుట్ విమానాశ్రయంపై దాడిచేసిన ఇజ్రాయిల్ విమానాలు సురక్షితంగా తిరిగి చేరాయని ఇజ్రాయిల్ సైనికాధికారులు టెల్ అవీవ్‌లో తెలిపారు.

దాదాపు 10 విమానాలు లేక 13 విమానాలు ధ్వంసం అయివుండవచ్చునని ఇజ్రాయిల్ అధికారులు తెలియచేశారు.

గత గురువారం ఏథెన్స్‌విమానాశ్రయంలో ఇజ్రాయిల్ విమానంపై దాడిచేసి ఒకరిని చంపిన సంఘటనలో బీరుట్ విమానాశ్రయం నుండి కొందరు వచ్చి పాల్గొన్నారని యీ అధికారులు ఆరోపించారు.

ఈచర్యకు అరిటి ప్రభుత్వం తోడ్పడిందని ఆరోపించారు.

శాసనమండలులలో ప్రాతినిధ్యం సమస్య

శాసనమండలులలో అధ్యాపకులకు కేటాయించిన స్థానాలను రద్దుచేసేందుకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు "సుప్రీతబుద్ధి"తో ప్రయత్నం చేస్తున్న ధోరణిపట్ల ఫెడరేషన్ ఆందోళన వ్యక్తం చేసింది.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అటువంటి చర్యలను తక్షణమే వదులుకోవాలనీ, శాసన సభల్లో అధ్యాపకుల సమస్యలను ఎత్తిచేందుకు ప్రాతినిధ్యం లేకుండా చేయకూడదని మహాసభ తీర్మానించింది. శాసనమండలుల స్థానాలకు ఓటుచేసేహక్కు ప్రాథమికోపాధ్యాయులకుకూడా కల్పించాలని తీర్మానించింది

అత్యవసర సర్వీసుల ఆర్డినెన్సు అధికారంతో కేంద్ర ప్రభుత్వోద్యోగులను అణచివేస్తున్న ప్రభుత్వ వైఖరికి ఈ సమావేశం నిరసన వ్యక్తంచేసింది.

రెండవ రోజు కూడా చర్చలు విఫలం

లక్నో, డిసెంబరు 29

ఉత్తర ప్రదేశ్ టీచర్ల సమ్మె విరమణ నిమిత్తం నేడు రెండవ రోజు జరిగిన చర్చలు కూడా విఫలమైనాయి.

సెంకతరీ, ప్రాథమిక అధ్యాపకులతో వేరు వేరుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. లాల్, తదితరు ఉన్నతాధికారులు 40 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

తిరిగి డిసెంబరు 31 న సెకంతరీ టీచర్లతోనూ, జనవరి ఒకటవ తేదీన ప్రాథమిక అధ్యాపకులతోనూ చర్చలు జరుగుతాయి

పాక్ అధ్యక్ష ఎన్నికల్లో భుట్టో పోటీ

కరాచీ డిశంబరు 28

గత నవంబరునుండి పాకిస్తాన్ రక్షణ నిబంధనక్రింద డిటెన్షన్‌లో వున్నప్పటికీ, రానున్నపాకిస్తాన్ అధ్యక్షుడ్నిన్నికల్లో పాకిస్తాన్ మాజీవిదేశాంగమంత్రిభుట్టోపోటీచేయనున్నట్లు నేడిక్కడ ప్రకటించబడింది.

వ్యవసాయ కార్మిక సమస్యలు

పరిష్కారానికి శ్రీ కల్యాణ సుందరమ్ సూచనలు

నాగర్ కోయిల్, డిసెంబరు 29

రాష్ట్రంలోనివ్యవసాయకార్మికులసమస్యల పరిష్కారానికి శాసనపరమైన చర్యలు తీసుకోవాలని కమ్య

ప్రధాని ఎన్నికల పర్యటనలో ప్రభుత్వ ధనం దుబారా

రాజ్యసభలో శ్రీ భూపేష్ విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 28

ఎన్నికల ప్రచారానికై ప్రధాని పర్యటన సందర్భంగా ప్రభుత్వ ధనం ఎంత ఖర్చుపెట్టినదీ అంచనా తయారుచెయ్యాలని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్ గుప్తా ప్రసంగిస్తూ డిమాండు చేశారు

ఇటీవల పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారానికి ప్రధాని జరగ్‌పూర్ వెళ్ళిన సందర్భం, సుమారు రు. 2 లక్షలు ఖర్చుపెట్టారనీ, ఆమె అక్కడ 20 నిమిషాలు మాత్రమే ప్రసంగించడం జరిగిందనీ, ఆ సమావేశానికి సుమారు 8 వేలమంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారనీ నేడు రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా ఐయట పెట్టారు.

ప్రధాని ఎన్నికల పర్యటనలకు ప్రభుత్వ ఖజానాకు ఎంతఖర్చు అయినదీ అంచనా తయారు చెయ్యాలనిహామా ఆయన కెప్పాలు

అంతకుముందు ప్రధాని ప్రస్తుత పత్రికా సంపాదకులు ఢిల్లీ దినపత్రికకు ప్రధాన సంపాదకుడుగా నియమింపనున్నట్లు వచ్చిన వార్తపై సక్రమమైన వివరణ జరిపించాలని గుప్తా డిమాండ్ చేశారు.

శ్రీ లోకనాథ్ మిశ్రా: పోలీసులు ఒక్కరేనా ప్రధాని ఎన్నికల ప్రసంగాన్ని విన్నవారు?

గుప్తా నేను ఆ విధంగా చెప్పడంలేదు. అక్కడ పోలీసులు. యితరులు కూడా ఉన్నారు. అయితే ఆమె ఎన్నికల సమావేశాలకు పెద్దఖర్చు ఖర్చుపెడుతున్నారనేదే చెప్పదలచుకున్నాను.

ఎన్నికల పర్యటనకు ప్రధాని ప్రభుత్వ విమానంలో వెళ్ళేటప్పుడు, ఆ అవకాశాన్ని వినియోగించుకోడానికి వీలుగా ఖరగ్ పార్టీల, నాయకులనుకూడా ఆమె ఆహ్వానించాలనిగుప్తా సూచించారు.

లండన్‌లో జరగనున్న కామన్వెల్త్ దేశాల సభకు ప్రధాని వెళ్ళడం పట్ల ఆయన వ్యతిరేకత తెలిపారు. మారిపోయిన పరిస్థితుల్లో ప్రధాని అక్కడికి వెళ్ళవలసిన ఎనిలేదని అన్నారు.

చతుర్థ ప్రణాళికను రూపొందించడంలో అలస్యం చేస్తున్నందుకు ఆయన విమర్శించారు. ఉపప్రధాని మొరార్జీ దేశాయి, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ గాడ్గిల్‌కు మధ్య ఏర్పడిన విభేదాల కారణంగా దేశానికి ప్రస్తుతం చతుర్థప్రణాళిక వుందదనీ వార్షిక ప్రణాళికలతోనే గడిచిపోతుందనీ అన్నారు

మొరార్జీదేశాయి కాంతిలాల్ దేశాయిలపై వచ్చిన ఆరోపణలపై ప్రధాని ఒక ప్రకటన చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు.

వ్యవసాయ విప్లవం అనే అంశంపై ఆహార వ్యవసాయశాఖ కొన్ని పత్రికలకు యిచ్చిన అడ్వర్‌టైజుమెంట్లపై స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ దయాభాయ్ పటేల్ ఆక్షేపణ తెలిపారు. ఇంగ్లీషులో అటువంటి అడ్వర్‌టైజ్‌మెంట్లు రైతాంగానికి ప్రయోజనకరం కాదని అన్నారు

కమ్యూనికేషన్‌ల శాఖను విమర్శిస్తూ, తంతి శాఖను యింకా సమర్థవంతంగా అభివృద్ధి పరచాలని అన్నారు.

బొంబాయి, కలకత్తాల వంటి పారిశ్రామిక నగరాలలో టెలివిజన్ స్టేషన్లు నెలకొల్పాలని పాటిల్, శ్రీ మణి కోరారు

టెలివిజన్ కేంద్రాన్ని నెలకొల్పేందుకు శ్రీ నగర్‌ను ఏప్రాతిపదికపైన ఎన్నికచేశారని మణి అడిగారు.

తర్వాత పలువురు సభ్యులు ప్రసంగించారు.

బీహార్ శోషిత్ దళ్ అభ్యర్థుల 2వ జాబితా

పాట్నా, డిసెంబరు 28

బీహార్ శోషిత్‌దళ్ రానున్న మధ్యంతర ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులకు సంబంధించి రెండవ జాబితాను 85 మంది అభ్యర్థులతో నేడు విడుదల చేసింది

ఇప్పటికి 120 నియోజకవర్గాలలో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించింది.

భారత్-తూ. పాక్ సరిహద్దుల్లో కాల్పులు

కృష్ణనగర్ డిసెంబరు 28

నాడియా జిల్లాలో మహూర్ సరిహద్దు తపాలీ కేంద్రంలోని 118 వ నెంబరు సరిహద్దు సమీపాన భారత సరిహద్దు దళాలు, తూర్పు పాకిస్తాన్ దళాల మధ్య నేటి మధ్యాహ్నం కాల్పులు జరిగాయి.

భారత-పాక్ సరిహద్దు విభజన వర్షలు కలకత్తాలో సుహృద్భావవాతావరణంలో నేటి మధ్యాహ్నం ముగియగా, ఈ కాల్పుల వార్త నేటి సాయంత్రం తెలియవచ్చింది.

రు. 28 కోట్లతో మణిపూర్ పంచవర్ష ప్రణాళిక

న్యూఢిల్లీ, డిసెంబరు 28

మణిపూర్ నాల్గవ పంచవర్ష ప్రణాళికకు గాను రు. 27.99 కోట్లు పెట్టుబడి పెట్టాలని నేడు ప్రణాళికా సంఘం నిర్ణయించింది.

వచ్చే సంవత్సరం ప్రణాళికకు రు 4.75 కోట్లు కేటాయించాలని నిర్ణయం చేయబడింది.

వారణాసికి వచ్చే వినోద యాత్రికుల వల్ల లక్షమందికి ఉపాధి

వారణాసి, డిసెంబరు 28

వారణాసికి వచ్చేపోయే వినోదయాత్రికుల సంఖ్య యిటీవల బాగా పెరిగినందున యాత్రికుల సౌకర్యాలుచూసే ఒక లక్ష మందికి జీవనోపాధులు లభించాయి.

వదేళ్ళనాడు వారణాసికి సంవత్సరానికి 8 వేలమంది యాత్రికులు వస్తూండేవారు. అలాంటిది ఈనాడు సంవత్సరానికి 40 వేల మంది వినోద యాత్రికులు వస్తున్నారని ప్రాంతీయ వినోదయాత్రా శాఖాధ్యోగి చెప్పారు.

ఇందు వారణాసికి 12 వేల మంది వినోదయాత్రికులువిదేశీయులతోసహా వచ్చారు. ప్రభుత్వ వినోదయాత్రా కేంద్రాలు వారి ద్వారా రు. 1.75 లక్షలు సంపాదించాయి.

భారత్‌కు 6500 సోవియట్ ట్రాక్టర్లు

ఒప్పందంపై సంతకాలు పూర్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 28

రు 4.3 కోట్ల విలువగల 6,500 సోవియట్ ట్రాక్టర్లను దిగుమతి చేసుకొనడానికి సోవియట్ యూనియన్ ట్రాక్టర్ల ఎగుమతి సంస్థతో భారత ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ నేడిక్కడ ఒక ఒప్పందంపై సంతకం చేసింది.

ట్రాక్టర్ల దిగుమతి ఒప్పందాలలోని పెద్ద వాటిలో యిది ఒకటి.

ఈ ఒప్పందాన్ని అనుసరించి 18 హార్సు పవరుగల ట్రాక్టర్లు ఆరువేల, 48 నుంచి 50 హార్సు పవరుగల ట్రాక్టర్లు ఐదువందలు సోవియట్ యూనియన్ నుంచి దిగుమతి అవుతాయి. ఈ ట్రాక్టర్లన్నింటినీ 1969 లోనే సరఫరాచేస్తారని భావిస్తున్నారు.

వివిధరాష్ట్రాలలో యాంత్రికమైన వ్యవసాయ ఆధార పరిశ్రమల కార్పొరేషన్ల ద్వారా ఈ ట్రాక్టర్లను పంపిణీ చేస్తారు.

వ్యవసాయాధార పరిశ్రమలకార్పొరేషన్ల స్వంత సర్వీసింగ్ సౌకర్యాలను నిర్మించుకొనేంతవరకు ఈ ట్రాక్టర్లకు సర్వీసు సౌకర్యాలను సోవియట్ సాంకేతిక నిపుణులు చేకూర్చడానికి ఈ ఒప్పందంలో వీలు కల్పించారు.

ట్రాక్టర్ల సరఫరా ప్రారంభమైన అనంతరం ఈ ట్రాక్టర్ల నిర్వహణకు సంబంధించి సాంకేతిక సహాయ నివ్వడానికి 4 గురు సోవియట్ నిపుణులను భారత్‌కు పంపిస్తారు. ట్రాక్టర్ల నిర్వహణకు సోవియట్‌లో శిక్షణ పొందేందుకు 4 గురు భారత సాంకేతిక నిపుణులను సోవియట్‌కు ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ పంపిస్తుంది. ఈ నిపుణుల నిమిత్తం అయ్యే వ్యయాన్ని సోవియట్ భరాయిస్తుంది

సోవియట్ ట్రాక్టర్లకు విడిభాగాలను సరఫరా చేయాలని కూడా నేటి ఒప్పందంలో ఉన్నది. అయితే ట్రాక్టర్ల విడిభాగాలను సంబంధించి మరొక సోవియట్ ఎగుమతి సంస్థతో ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ త్వరలో ఒప్పందం కుదుర్చుకుంటుంది.

భారత్‌కు యిప్పటికి 20 వేలకుపైగా సోవియట్ ట్రాక్టర్లు సరఫరా అయ్యాయి. అయితే ట్రాక్టర్ల సరఫరాకు సంబంధించి ప్రభుత్వ రంగ సంస్థతో ఒప్పందం చేసుకొనడం యిదే ప్రథమం సోవియట్ ట్రాక్టరు ఎగుమతి సంస్థ ఉపాధ్యక్షులు యం. ఎ చెకమారెవ్ అన్నారు. ఆయన సోవియట్ తరఫున ఒప్పందంపై సంతకం చేశారు.

భారత ప్రభుత్వ వాణిజ్య సంస్థ తరఫున శ్రీ పి జె ఫెర్నాండెజ్ ఒప్పందంపై సంతకం చేశారు.

18 హార్సు పవరు ట్రాక్టరు ఖరీదు రు. 6050 లు. 48 - 50 హార్సు పవరు ట్రాక్టరు ఖరీదు రు 13 385 లు అవుతుంది అయితే రెండవరకం ట్రాక్టరును ఖరీదుచేసే వారికి నిర్వహణ నదుపాయాలు నిమిత్తం ట్రాక్టరు ఖరీదులో సు 600 లు అగ్రిస్తారు.

వ్యవసాయదారులకి అమ్మే 18 హార్సు పవరు ట్రాక్టరు ధర రు. 9 వేలు రు. 10 వేల మధ్యన ఉంటుంది అయితే ఈ ధర ప్రస్తుత ధరకన్నా తక్కువే

ట్రాక్టర్ల విషయంలో మాదుయన్న ధరలు మార్కెట్టును నిరోధించడానికి నేటి ఒప్పందం తోడ్పడుతుంది.

టాగూర్‌పై ఆచార్య ప్లాటోవ్ గ్రంథానికి బహుమతి

సోవియట్-భారత సాంస్కృతిక సంఘంచే

న్యూఢిల్లీ, డిసెంబరు 28

భారతదేశాన్ని గురించి వ్రాసిన ఉత్తమ గ్రంథ రచనకిచ్చే బహుమతి ఆచార్య దిమిట్రిప్లాటోవ్‌కు లభించిందని ఎ. పి ఎన్ వార్తాసంస్థ తెలియజేసింది.

విశ్వకవి 'రవీంద్రనాథ టాగూర్ జీవితం రచనా వ్యాసంగం' అన్న గ్రంథ రచనకు ప్లాటోవ్‌కు యీ బహుమతి లభించింది. ఆచార్య ప్లాటోవ్ ఉపాధ్యాయ శిక్షణ సంస్థలో ఆచార్యుడు. స్టుడిసేవ్ ప్రాంతీయ శాంతిసంఘ అధ్యక్షవర్గ సభ్యుడు.

ప్రాంతీయ అసమానతలపై ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 28

ప్రాంతీయ అసమానతల సమస్యపై ప్రభుత్వ ఆలోచన ఒక మాసం రోజులలో స్పష్టమవుతుందని నేడిక్కడ తెలిసివచ్చింది.

ఈ సమస్యను జాతీయ అభివృద్ధి సమితి ప్రణాళికా సంఘంతోసహా వివిధ స్థాయిలలో పరిశీలిస్తున్నాయి. జాతీయ అభివృద్ధి సమితి ప్రణాళికా సంఘం ఈ సమస్యపై రెండు ఉపసంఘాలను నియమించాయి.

ఆ ఉపసంఘాలు తమ నివేదికలను ఒకవారి మీదటానికి ప్రభుత్వానికి సమర్పిస్తాయని భావిస్తున్నారు.

చైనా గుర్తులున్న ఆయుధాల స్వాధీనం

వాగా విద్రోహుల నుండి

గౌహతి డిసెంబరు 28

ఈనెల 12, 13 తేదీలలో ఉత్తర కచార్ కొండలలో నాగా విద్రోహులతో జరిగిన పోరాటంలో భారత పోలీసులు చైనా గుర్తులున్న మరణపాకిని, రైఫిల్సు కొంత మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారని అస్సాం ఐ జి. పి. శ్రీ బి కె. బారువా నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

కొన్ని పత్రికలు కూడా దొరికాయని ఆయన చెప్పారు.

ఆ పత్రికలలోని విషయాలను వెల్లడించడానికి అయన నిరాకరించారు.

కేంద్రోద్యోగులపై సానుభూతి

శ్రీ బెనర్జీకి ప్రధాని హామీ

న్యూఢిల్లీ డిసెంబరు 28

సెప్టెంబరు 19 నాటి సమ్మెలో పాల్గొన్న ఉద్యోగుల కెవరికైనా ప్రత్యేకంగా అన్యాయం జరిగిన సందర్భాలుంటే, ప్రతి పక్షాలకు చెందిన పార్లమెంటు సభ్యులు ప్రభుత్వానికి ఆ సమాచారాన్ని అందజేయవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కోరినట్లు తెలియవస్తోంది

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. ఎమ్. బెనర్జీ డిసెంబరు 17న ప్రానిన ఒక లేఖకు జవాబిస్తూ పగసాధింపుసందర్భాలేమైనాపుంటే, వాటిని గురించి తెలియజేస్తే సానుభూతితో ప్రభుత్వం వాటిని పరిశీలిస్తుందని ప్రధాని తెలియజేశారు.

తాండూరు ఉప ఎన్నికకు నామినేషన్లు

హైదరాబాదు, డిసెంబరు 28

తాండూరు శాసన సభా నియోజకవర్గానికి జరుగనున్న ఉపఎన్నికకు ఇద్దరు కాంగ్రెసు వాదులు, ఇద్దరు ఇండిపెండెంట్లు నేడు నామినేషన్లు దాఖలు చేశారు.

కాంగ్రెసు వాదులు శ్రీ యుతులు మణిక్ రావు, మాధవరెడ్డి, ఇండిపెండెంట్లు శ్రీ యుతులు వి. వీరభద్రరావు, బాజీమహ్మద్ ఖాన్ నామినేషన్లు దాఖలు చేశారు.

టర్కీ దక్షిణ ప్రాంతంలో సంభవించిన వరదలలో దాదాపు 25 మంది మరణించారని అనధికారవర్గాలు తెలియచేస్తున్నాయి.

ముఖ్యమంత్రుల అసమర్థత

ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుని విమర్శ

హైదరాబాదు డిసెంబరు 28

రాష్ట్రాలకు చతుర్థ ప్రణాళికలో నిధుల కేటాయింపు విషయంలో యిటీవల జరిగిన జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో కొంతమంది ముఖ్యమంత్రులు గట్టిగా మాట్లాడకపోవడం ఏమాత్రం సరికాదని ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షుడు డాక్టర్ గాడిల్ అన్నారు. భారత ఎకనామిక్ అసోసియేషన్ స్వర్ణోత్సవం సందర్భంగా ఆయన యిక్కడ ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

పంజాబు, గుజరాత్ రాష్ట్రాల ముఖ్యమంత్రులే అలా మాట్లాడితే ఒరిస్సా, అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏ మి మాట్లాడవలసి వుంటుందనీ, తమ రాష్ట్రాల ప్రణాళికలకు పెట్టుబడి పెట్టేందుకు పైరాష్ట్రాలకు పెట్టుబడులు లేవని ఆయన అన్నారు.

రాజస్థాన్‌లో 480 ఆకలి చావులు

జైపూర్, డిసెంబరు 28

రాజస్థాన్‌లో కరువు వాతపడిన జిల్లాలో 380 నుంచి 480 వరకు ఆకలి చావులు సంభవించాయని రాష్ట్ర జనసంఘం అధ్యక్షులు శ్రీ కృష్ణకుమార్ గోయెల్ అన్నారు.

పార్టీ ప్రతినిధుల సమితి సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

రాష్ట్రంలోని కరువు పరిస్థితులను గురించి కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు,

వర్షాభావ ప్రాంతాల ప్రజలకు ఆహార దాన్యాలను సరఫరా చేయడంలో, రాజస్థాన్ కెనాల్ నిర్మాణానికి, గొట్టపుబావుల త్రవ్వకానికి తగిన నిధులు మంజూరు చేయడంలోనూ కేంద్రం చిన్న చూపు ప్రదర్శించిందని ఆయన తెలిపారు.

చలిగాడ్పులకు 17 మంది మృతి

బీహారు, ఢిల్లీ, అహ్మదాబాదులలో

పాట్నా, డిసెంబరు 28

బీహారులో ముగ్గురు బాలలతో సహా 12 మంది విపరీతమైన చలిగాడ్పులకు మృతి చెందినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

ముజఫరుజిల్లాలో 6 గురు, గయలో ముగ్గురు, పాట్నాజిల్లాలో ముగ్గురు మృతి చెందారు.

పాట్నానగరంలోకూడా పరిశీతంగా చలి గాలులు వీస్తున్నాయి.

అహ్మదాబాదులో ఇద్దరు మృతి

అహ్మదాబాద్‌లో గత రెండురోజులుగా వున్న చలిగాడ్పులవలన ఇద్దరు మృతి చెందారు.

అహ్మదాబాదు నగరంలో నేటి కనీస ఉష్ణోగ్రత 5.5 సెంట్రిగ్రేడ్ డిగ్రీలున్నది. నిన్న 4.4 డిగ్రీలున్నది. నేటి ఉష్ణోగ్రత మామూలుకన్నా 4 డిగ్రీలు తక్కువగానున్నది

ఢిల్లీలో

గత నాలుగు రోజులుగా ఢిల్లీలో విపరీతంగా వీస్తున్న చలిగాడ్పులవలన ఇద్దరు మృతి చెందారు.

అందులో ఒకరు 70 ఏండ్ల వృద్ధుడు సఫ్దర్‌జంగ్ రైల్వే స్టేషన్ వద్ద అయన మృతి చెందారు మరొకరు యిద్దరు పసిబాలిక, నికాల్‌సన్ స్క్వేర్ ప్రాంతాలలో మృతి చెందారు.

సోవియట్‌కు భారత్ ఉన్ని దుస్తుల సరఫరా

న్యూఢిల్లీ డిసెంబరు 28

రు. 2.5 కోట్ల విలువగల ఉలి, ఉన్ని దుస్తులను భారత్‌నుంచి కొనుగోలుచేయడానికి సోవియట్ యూనియన్ అర్డరు చేసింది.

వీటి సరఫరాకు సంబంధించి నేడు ఒక ఒప్పందంపై సోవియట్ సంతకం చేసింది.

స్వదేశంలో తయారుకాగల యంత్రపరికరాల దిగుమతిపై నిషేధం: శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రకటన

కలకత్తా డిసెంబరు 28

స్వదేశంలో తయారుకావడానికి అవకాశమున్న యంత్రపరికరాలను, విడిభాగాలను దిగుమతి చేసుకొనడాన్ని నిషేధించుతామని కేంద్ర పారిశ్రామికాభివృద్ధిమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడిక్కడ స్పష్టంగా ప్రకటించారు

భారత కాగితపు మిల్లుల అసోసియేషన్ వార్షిక సాధారణ సమావేశం ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు

కాగితంగుజ్జు, కాగితం తయారీలాంటి పరిశ్రమలు స్వదేశీ యంత్రపరికరాలపై ఆధారపడాలి. పరిశ్రమలు దిగుమతులకన్నా ఉత్పత్తి శక్తిని నిర్మించుకొనడానికి ప్రాధాన్యం యివ్వాలని ఆయన అన్నారు.

ఈ యేడాది రు 550 లక్షల ఎగుమతి లక్ష్యాన్ని సాధించిన కాగితపు పరిశ్రమ ఎగుమతులకు అయన తన సంతృప్తిని వ్యక్తం చేస్తూ యింకా కాగితం ఎగుమతుల పెంపు దలకు అవకాశమున్నదని తెలిపారు

ఆర్థిక ప్రోత్సాహాన్ని కాగితం ఎగుమతుల 10 నుంచి 15 శాతానికి ఇటీవల పెంచిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఎగుమతి మార్కెట్టులో సమర్థవంతంగా పోటీచేయడానికి కాగితం ఉత్పత్తిదారులు అదనపు అవకాశం కల్పిస్తుందని ఆయన చెప్పారు

దతుర్థ ఎజన్నికా కాలంలో ప్రస్తుతమున్న 0.4 లక్షల టన్నుల కాగితం ఉత్పత్తి తనీసం 60 వేల టన్నుల ఎగుమతితో సహా 0.6 లక్షల టన్నులకు పెంచడం అవసరం. న్యూస్ ప్రింటుకు ప్రస్తుతమున్న డిమాండును చేరుకొనడానికి కొంతగానున్న 2.6 లక్షల టన్నుల న్యూస్ ప్రింటును స్వదేశంలో ఉత్పత్తి చేయాలి. దీని నిమిత్తం రు. 300 కోట్లు పెట్టుబడి అవసరమని ఆయన తెలిపారు.

కాగితపు పరిశ్రమకు దాదాపు రు. 325 కోట్లు పెట్టుబడి అవసరమవుతుందని ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ హరక్ శంకర్ సింఘానియా అన్నారు.

కాగితపు పరిశ్రమ ముడి పదార్థాలకు పెరుగుతున్న అవసరాలను తీర్చడానికిగాను సక్రమంగా అడవుల పెంపకానికి జాతీయ అటవీ విధానాన్ని రూపొందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

కాగితపు పరిశ్రమల విస్తరణ జరగాలంటే ఉత్పత్తిదారులకు యంత్రనిర్మాణంలో అదనపు సాంకేతిక నైపుణ్యం లభ్యమయ్యేటట్లు చేయడం అత్యవసరమని ఆయన అన్నారు.

ఉపరాష్ట్రపతి సూచన

(1 వ పేజీ తరువాయి)

240 గదులుగల విద్యార్థి వసతి గృహానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి విద్యార్థులు దౌర్జన్య పర్యల్లో పాల్గొనడం కాదనీ, వ్యవసాయోత్పత్తి పెంచడానికి వారు పూనుకోవాలనీ విజ్ఞప్తి చేశారు.

వెంకటేశ్వరవిశ్వవిద్యాలయంలోని హాస్టళ్ళు నిధానాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మార్చాలని వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ శ్రీ ఓ. పుల్లారెడ్డి సూచించారు.

వందనసమర్పణచేస్తూ, వ్యవసాయంపై భారతదేశం పదివేలకోట్ల రూపాయలను ఖర్చుచేసినట్లయితే మనం యితర దేశాలకు ఆహార పదార్థాల భిక్షకై వెళ్ళనవసరంలేదని శ్రీ కందుల ఓబులరెడ్డి చెప్పారు.

అస్సాం కొండ ప్రాంతాలకు స్వయంపాలన బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 28

అస్సాం రాష్ట్రంలోని కొన్ని కొండ ప్రాంతాలను స్వయం పాలిత ప్రాంతాలుగా రూపొందించేందుకు రాజ్యాంగం 22 వ సవరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల సెలక్టు కమిటీకి నేడు పార్లమెంటు సమర్పించింది.

గతవారం లోక్‌సభలో బిల్లుపై ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదించింది. నేడు రాజ్యసభ కూడా బిల్లుపై చర్చ జరగకుండానే లోక్‌సభలో ఏకీభావం ప్రకటించింది.

అస్సాం పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూపొందించిన సూత్రాన్ని అస్సాంలో అన్ని పార్టీలు అంగీకరించాయని డిప్యూటీ హోం మంత్రి శ్రీకె యస్ రామస్వామి తీర్మానాన్ని ప్రవేశపెడుతూ చెప్పారు. పై సూత్రానికి, కొండ ప్రజలు, లోయలలోని ప్రజలు, అస్సాం ప్రభుత్వం అంగీకరించాయని అన్నారు

గుజరాతీ దినపత్రికల సమస్య

రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ డిసెంబరు 28

గుజరాత్‌లోని రోక్‌సత్తా, జనసత్తా గ్రూపు పత్రికలకు కేటాయించిన రు. 25 లక్షల అప్పును ఉపసంహరించుకున్నారనే వదంతిపై ప్రభుత్వం నిర్దిష్టమైన సమాధానమివ్వాలని నేడు రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా డిమాండ్ చేశారు

ప్రభుత్వం అప్పులు పొందిన పత్రికలను స్వేచ్ఛ పుండదని ప్రెస్ కౌన్సిల్ చేసిన నిర్ణయం దీనికి వర్తిస్తుందా? తెలుపవలసిందిగా ఆయన అన్నారు.

చంద్రుణ్ణి చేరడానికి తగిన సమాచారం లభించలేదు

అమెరికా శాస్త్రవేత్త ప్రకటన

డల్లాస్, డిసెంబరు 28

చంద్రగ్రహానికి సంబంధించిన శాస్త్రీయ సమాచారంలో సిద్ధహస్తుడూ, నోబుల్ బహుమతి గ్రహీత అయిన డా॥ హెరాల్డ్ క్యూరే విన్నఇక్కడ ఒకపత్రికాసమావేశంలో ప్రసంగిస్తూ మానవుడు చంద్ర మండలంలో అడుగిడడానికి తగిన సమాచారాన్నంతటినీ అపోలో-8 సేకరించలేదని చెప్పారు.

డి. ఏ. సమస్యపై నిర్ణయంవాయిదా

వచ్చే జె. సి. ఎం. సమావేశంలో పరిశీలనకు ప్రభుత్వ ప్రతినిధుల సమ్మతి

న్యూఢిల్లీ, డిసెంబరు 28

కేంద్రప్రభుత్వోద్యోగుల ప్రస్తుత కరువుభత్యం పద్ధతిని పునర్వ్యవస్థీకరించాలన్న ఉద్యోగుల డిమాండ్ విషయమై సంయుక్త సంప్రదింపుల సంఘం (జె. సి. యం.) జాతీయ సమితి నిన్నటి సమావేశంలో ఏవిధమైన నిర్ణయం గైకొనలేదు. దానిని వచ్చే సమావేశానికి వాయిదా వేశారు.

జె. సి. యం. రెండురోజుల సమావేశం నిన్నటితో ముగిసింది.

దరలస్థాయిలో పెరుగుదలకు అనుగుణంగా సకాలంలో పూర్తి పరిహారాన్ని యిచ్చేందుకు వీలు కలిగించే సూత్రం ఆధారంగా కరువు భత్యం విధానాన్ని పునర్వ్యవస్థీకరించాలని ఉద్యోగుల ప్రతినిధులు కోరారు.

ప్రస్తుత విధానం తద్విన్నమైన పద్ధతుల ప్రాతిపదికగా వుందని, సకాలంలో పెంపుదలను ఉద్యోగులు పొందలేకపోతున్నారని వారు చెప్పారు. సరియైన విధానం లేనందువలన ఉద్యోగుల నిజ వేతనాలు క్షీణంగా పడిపోతున్నాయని, జీవనవ్యయ సూచీలో సగటు పెరుగుదలను నిర్ణయించడానికి వ్యవధి ఇప్పటివరకు 12 మాసాలు గాక మూడు మాసాలే వుండాలని వారు చెప్పారు. ప్రస్తుతం వున్నరీతిగా ప్రతి 10 పాయింట్లకు గాక ప్రతి 5 పాయింట్ల పెరుగుదలకు పరిహారం ఇవ్వాలన్నారు 4, 3 క్లాసులలోని అన్నివర్గాల నిమ్నాదాయి పూర్తి పరిహారాన్ని చెల్లించాలన్నారు.

నెలవారి మూలవేతనం రు. 1000 వరకు పొందే ప్రతి ఉద్యోగికి డి ఎ. పరిహారాన్ని విస్తరింపజేయాలని కోరారు.

ఈ కోర్కెలన్నింటిపైన ప్రభుత్వ ప్రతినిధులు మౌనంగా వున్నారు. జె. సి. యం. జాతీయ సమితి వచ్చే సమావేశంలోపు ప్రభుత్వం ఈ కోర్కెలను పరిశీలిస్తుందని మాత్రమే చెప్పారు. తదుపరి సమావేశం ఎప్పుడు జరగాలన్న విషయం నిర్ణయంచబడలేదు.

నిన్నటి సమావేశానికిహాజరు మంత్రిమండలి కార్యదర్శి శ్రీ డి ఎస్. జోషి అధ్యక్షత వహించారు.

పెన్షన్ పథకం

పెన్షన్ పథకం విషయంలో నిర్ణయం గైకొనడానికి ఉద్యోగుల కిచ్చే అవకాశాన్ని 1969 మార్చి 31 వరకు పొడిగించాలని నిర్ణయించింది. ఇందునిమిత్తం గతంలో నిర్ణయించిన తుదిగడువు 1968 డిసెంబరు 31 మూలవేతనంలోకొంతభాగం కరువుభత్యానికి విలీనంచేస్తూ నిన్నగైకొన్న నిర్ణయాదృష్ట్యా ప్రస్తుతం ప్రావిడెంట్ ఫండ్ కట్టుకొంటున్న ఉద్యోగులు తమకు ఏది లాభదాయకమో నిర్ణయించుకొనేందుకు వీలుగా ఈ పొడిగింపు జరిగింది.

విద్యా విషయక సహాయ పథకం

కేంద్ర ప్రభుత్వోద్యోగుల పిల్లలకు విద్యా విషయక సహాయ పథకానికి సంబంధించిన విషయంకూడా చర్చించారు.

కేంద్ర పాఠశాలల్లో వసూలు చేసిన ఫీజును తిరిగి చెల్లింపవలసినదిగా 1965 లో జారీచేసిన ఉత్తర్వును ప్రభుత్వ ప్రతినిధులు వివరించారు. ప్రాథమిక స్థాయిలో ఉద్యోగుల పిల్లలనుండి వసూలు చేసిన ఫీజు పూర్తిగా తిరిగి ఇచ్చివేయబడుతుంది మాధ్యమిక స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే ఫీజు స్థాయికి పరిమితం చేసి మిగతా ఫీజు తిరిగి చెల్లింపబడుతుంది

9 నుండి 11 వ తరగతి ఫీజులను, కేంద్ర పాఠశాలలు వసూలుచేసిన ఫీజు పరిధిలో ప్రభుత్వం తిరిగి చెల్లించవలసి వచ్చేటట్లు, రక్షణశాఖ ఆధ్వర్యాన నిర్వహింపబడే పాఠశాలల్లో వసూలుచేసే ఫీజు రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసేవాటితో సమంగా వుంటుంది.

అణ్వాయుధ అభివృద్ధికి మావో ఉత్తర్వు

హాంకాంగ్, డిసెంబరు 28

చైనాలోప్రారంభింపబడిన సాంస్కృతిక విప్లవం కారణంగా, అంతరాయం ఏర్పడిన చైనా అణ్వాయుధ అభివృద్ధిలో పెద్ద ముందడుగు వెయ్యాలని చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు మావో సేటుంగ్ ఉత్తర్వు పనినట్లు కొంతమంది పాశ్చాత్య పరిశీలకులు తెలియజేస్తున్నారు.

చైనా నిన్న జరిపిన 8 వ అణుబాంబు పరీక్షను గురించి నేడు ముందుగా పెకింగ్ రేడియో ప్రకటించలేదు

1967 డిసెంబరు 29 న చైనా జరిపిన అణుపరీక్షను గురించి పెకింగ్ ప్రకటన చేయనందున 8 వ అణుపరీక్షపై ఎప్పుడు ప్రకటన చేస్తారని ఎదురుచూడవలసిరాగింది. 7 వ అణుపరీక్ష జరిపినట్లు పాశ్చాత్య పరిశీలకులే బయటపెట్టారు.

1967 జూన్ 17 న చైనా జరిపిన అణుపరీక్షలోనూ నిన్నజరిపిన మూడు మెగాటన్నుల బాంబునే పరీక్షించింది. చైనా హైడ్రోజన్ బాంబును పేల్చినట్లుఅమెరికా అణుశక్తి కమిషన్ అప్పుడు ప్రకటించింది.

1964 అక్టోబరు 16 న చైనా మొదటి అణుపరీక్ష జరిపిన 32 మాసాలకే హైడ్రోజన్ బాంబు పరీక్ష జరపడం ద్వారా, ప్రపంచంలో హైడ్రోజన్ బాంబు గల దేశాలలో నాల్గవ స్థానం ఆక్రమించింది. ఆ హైడ్రోజన్ బాంబు పరీక్షను సాంస్కృతిక విప్లవం సందర్భంగా చైనా అంతటా మావో సేటుంగ్ ఆలోచన ఫలితమని విపరీతంగా కొనియాడారు.

విలియం అండర్సుకు ప్రొమోషన్

అమెరికా అంతరిక్ష యాత్రికుడు

హ్యూస్టన్ (టెక్సాస్), డిసెంబరు 28

చంద్రునిచుట్టూ జయప్రదంగా పరిభ్రమించివచ్చిన అంతరిక్ష యాత్రికుడు విలియం అండర్స్‌ను వైమానికదళ లెఫ్టినెంటు కర్నల్‌గా నేడు ప్రమోటు చేశారు.

అణ్వాయుధ అభివృద్ధి పరీక్షలు

న్యాయవిచారణకు అన్నాదురై నిరాకరణ

మద్రాసు, డిసెంబరు 28

తంజావూరుజిల్లా కీలవెన్‌మణి గ్రామంలో 42 మంది వ్యవసాయ కార్మికుల సజీవదహనానికి దారితీసిన దుర్ఘటనపై న్యాయవిచారణ జరిపేది లేదని మద్రాసు ముఖ్యమంత్రి శ్ర

అంతర్ యూనివర్శిటీ క్రికెట్

ఫైనల్సుకు ఉస్మానియా చేరిక

మద్రాసు. డిసెంబరు 28

నేడిక్కడ జరిగిన అంతర్ యూనివర్శిటీ (దక్షిణ మండల) క్రికెట్ పోటీలో ఉస్మానియా యూనివర్శిటీ జట్టు ఇన్నింగ్స్, 267 పరుగులఅధిక్యతతో బెంగుళూరు వ్యవసాయ విశ్వ విద్యాలయ జట్టును ఓడించి ఫైనల్సుకు చేరుకున్నది. అట ఇంకా ఒక రోజు మిగిలి వుండగానే ఉస్మానియా ఈ విజయాన్ని సాధించింది.

బెంగుళూరు జట్టు తమ మొదటి ఇన్నింగ్సులో 61 పరుగులు చేసి ఆలౌటు అయింది. తరువాత రెండవ ఇన్నింగ్సును ప్రారంభించిన బెంగుళూరు యూనివర్శిటి జట్టు 81 పరుగులు మాత్రమే చేసి ఆలౌటు అయింది స్కోరు వివరాలు :

ఉస్మానియా : 414

బెంగుళూరు : 61, 81,

రెండు ఇన్నింగ్సులలో ఉస్మానియా బౌలర్లు అయిన నయుముద్దీన్, నాగేష్, పటేల్‌లు ఐదేసి వికెట్లను పడగొట్టారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో మూడు కొత్తరికార్డులు

హైద్రాబాద్, డిసెంబర్ 28

అఖిలభారత అంతర్ యూనివర్శిటీ వెయిట్ లిఫ్టింగ్ రెండవరోజు పోటీలో వ్రస్తుతంవున్న లైట్ వెయిట్, మిడిల్ వెయిట్, లైట్ హెవివెయిట్ రికార్డులు అధిగమించబడ్డాయి.

ఉస్మానియా యూనివర్శిటికి చెందిన మూజహిద్ హుసేన్ లైట్ హెవీ వెయిట్‌లో 315 కిలోగ్రాములు ఎత్తి నూతన రికార్డును స్థాపించాడు.

బొంబాయికి చెందిన అహ్మద్ రజా 320 కిలోగ్రాములు ఎత్తి లైట్ వెయిట్‌లో నూతన రికార్డును స్థాపించాడు.

మిడిల్ వెయిట్‌లో కేరళకు చెందిన జోషన్ 315 కిలోగ్రాములు ఎత్తి 9 సంవత్సరాల క్రితం స్థాపించిన 8 కార్డుస్థానే నూతన రికార్డును స్థాపించాడు.

నిరూపమ వసంత్‌కు స్త్రీల టెన్నిస్ టైటిల్

కలకత్తా, డిసెంబరు 28

కుమారి నిరూపమ వసంత్ అఖిల భారత లాన్ టెన్నిస్ స్త్రీల సింగిల్సు టైటిల్‌ను గెలుచుకున్నది. నిరూపమ 6-1, 3-6, 6-3 స్కోరుతో అమెరికాకు చెందిన శ్రీమతి టిమ్‌ను ఓడించింది.

డబుల్సు టైటిల్‌ను జైదీప్ ముఖర్జీ, ప్రేమ్‌జీత్‌లాల్‌లు తిరిగి నిలుపుకోగలిగారు. ఫైనల్సులో ప్రేం, ముఖర్జీలు 4-6, 6-3, 6-3, 6-3 స్కోరుతో పోలెండ్‌కు చెందిన నోవాకి, రిబర్‌జెక్‌లను గడించారు.

ఈరోజు జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ సెమీ ఫైనల్సులో యస్. ద్రోవ్, కుమారి జె. దిబార్ (రుమేనియా)లు 6-2, 6-3 స్కోరుతో క్యాంమినోత్ర, విరూపమవసంత్‌లను ఓడించి ఫైనల్సుకు చేరుకున్నారు.

స్కూల్ బాయిస్ పోటీ 'డ్రా'

ఎడ్‌లాయిడ్, డిసెంబర్ 28

భారత్ స్కూల్ బాయిస్, దక్షిణ ఆస్ట్రేలియా స్కూల్ బాయిస్ జట్ల మధ్య జరిగిన మూడు రోజుల క్రికెట్ పోటీ 'డ్రా' అయింది. అట గెలిచేందుకు మిగిలిన 250 నిముషాలలో 340 పరుగులు చేయవలసిన ఆస్ట్రేలియా జట్టు ఆటముగిసే సమయానికి 5 వికెట్ల నష్టానికి 234 పరుగులు చేసినందున పోటీ 'డ్రా' అయింది.

స్కోరు వివరాలు :

భారత్ : 260, 223 ;

దక్షిణ ఆస్ట్రేలియా : 122, 5 వికెట్లకు 234 పరుగులు.

నర్సరావుపేటలో క్యారమ్స్ పోటీలు సమాప్తి

నర్సరావుపేట, డిసెంబరు 28

కల్పన అర్టు థియేటర్సు (నర్సరావుపేట) ఆధ్వర్యాన 22 నుండి 25 వ తేదీ వరకు జరిగిన క్యారమ్స్ స్వర్ణపతక పోటీలు ముగిసాయి.

సింగిల్స్ పోటీలో విన్నరుగా యస్.యస్. నారాయణ (సూరి) నర్సరావుపేట గెలుపొందారు. రన్నర్‌గా టి యస్. రామారావు(సత్తెనపల్లి) గెలుపొందారు.

డబుల్సు పోటీలో విన్నర్సు సూరి, వై.వి. రావులు (నర్సరావుపేట) గెలుపొందారు. రన్నర్సుగా టి. రామారావు, పి. బాబ్జి (సత్తెనపల్లి) గెలుపొందారు.

ఈ సందర్భంగా 28 వ తేదీన ముప్పిన్ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసరు శ్రీ రామచంద్రన్ అధ్యక్షతనజరిగిననభలో డి.సి.టి.ఒ, శ్రీ పి హరనాథ్‌బాబావిజేతలకుబహుమతులను ఇచ్చారు.

తరువాత కల్పన అర్టువిమేటర్సు వారిచే 'వగ' 'కాలహెల' నాటికలు ప్రదర్శింపబడినవి.

ప్రత్తిపాడులో రాష్ట్రస్థాయి వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు

ప్రత్తిపాడు, డిసెంబరు 29

గుంటూరుజిల్లా ప్రత్తిపాడులోయూత్‌క్లబ్ ఆధ్వర్యాన జనవరి 10, 11, 12, 13 తేదీలలో రాష్ట్రస్థాయి వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయి.

పోటీలలో పాల్గొనదలచినవారు తమ ఎంట్రీలను జనవరి 4 వ తేదీలోపల వి. శేషగిరిరావు (యూత్‌క్లబ్ కార్యదర్శి) ప్రత్తిపాడు, గుంటూరుజిల్లాకు పంపవలెను.

తొస్సిపూడిలో ఆటలపోటీలు

తొస్సిపూడి, డిసెంబరు 29

తూర్పుగోదావరి జిల్లా, తొస్సిపూడి గ్రామంలో శ్రీ రామారెడ్డి మెమోరియల్ యువజన సంఘం ఆధ్వర్యాన జనవరి 13, 14, 15-16, తేదీలలో సినియర్ బ్యాడ్మింటన్, చెదురుగుదు, జూనియర్ కబడ్డీ పోటీలు నిర్వహింపబడును.

పోటీలలో పాల్గొనదలచినవారు జనవరి 17 వ తేదిలోపల ప్రవేశ రుసుంతోసహా తమ ఎంట్రీలను కార్యదర్శి తొస్సిపూడి, పండ్రలపాక పోస్టు తూ. గో. జిల్లాకు పంపవలయును.

షెడ్యూల్డు కులాలకు విద్యా, ఉద్యోగాల్లో 85 శాతం స్థానాలు

శ్రీ బి. పి. మండల్ డిమాండ్

హైదరాబాదు, డిసెంబరు 28

షెడ్యూల్డు కులాలకు, జాతులకు, దళిత వర్గాలకు, విద్యాసంస్థల్లోను, ఉద్యోగాల్లోనూ 85 శాతం స్థానాలను కేటాయించాలని బీహారు మాజీ ముఖ్యమంత్రి శ్రీ బి. పి. మండల్ డిమాండ్ చేశారు.

43 వ అఖిలభారత యాదవ మహాసభలో నిన్న రాత్రి ప్రారంభోపన్యాసమిస్తూ, సమాజంలో 5 శాతం మాత్రమే వున్న అగ్ర కులాలవారి చేతులనుండి రాజకీయ నాయకత్వాన్ని తీసివేసిన నాడు గాని దళితవర్గాల పరిస్థితి మెరుగవదని శ్రీ మండల్ చెప్పారు.

కాంగ్రెస్, జనసంఘం, సంయుక్త సోషలిస్టు పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు పార్టీల నాయకులందరూ అగ్ర కులాలకు చెందిన వారేనని, వారిని నాయకత్వం నుండి తొలగించిన నాడుగాని యాదవులకు, తదితర దళిత వర్గాలవారికి ముక్తి, మోక్షం ఉండబోదని శ్రీ మండల్ చెప్పారు.

మహాసభకు అధ్యక్షతవహించిన శ్రీ రావ్ బీరేందర్‌సింగ్ ప్రసంగిస్తూ పైన్యంలో సిఖ్ఖు,మరాఠా, డోగ్రా, గూర్ఖా దళాలవలెనే 'యాదవ' దళాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

దేశం నలుమూలలనుండి 500 మంది ప్రతినిధులు మహాసభకు హాజరయారు.

జనవరి 1 నాటికి మధ్యప్రదేశ్ మంత్రి వర్గ పునర్నిర్మాణం

శ్రీమతి సింధియా ఆశాభావం

ఇండోర్, డిసెంబరు 28

మధ్యప్రదేశ్‌లోని పాలక పార్టీ అయిన సంయుక్త విధాయక్‌దళ్ నాయకురాలు శ్రీమతి విజయరాజె సింధియా, రాష్ట్ర మంత్రి వర్గ పునర్నిర్మాణం జనవరి 1 వ తేదీకి పూర్తిఅవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

నిన్న యిక్కడ జరిగిన ఏడవ భారత గ్రంథాలయ మహాసభ సందర్భంగా విలేకరులతో ప్రసంగిస్తూ ఆమె ఈ విషయం చెప్పారు.

రాష్ట్ర వ్యాపిత నిరశన సత్యాగ్రహం

కేరళ రవాణా ఉద్యోగుల కార్యాచరణ సమితి నిర్ణయం

తిరువనంపురం, డిసెంబరు 28

డిసెంబరు 30 న రాష్ట్ర వ్యాపితంగా రవాణా కార్మికుల మూకుమ్మడి నిరాహార సత్యాగ్రహాలు జరపాలని కేరళ రవాణా కార్మిక సంయుక్త కార్యాచరణ సమితి నిశ్చయించింది.

ఎ. ఐ. టి. యు సి. నాయకులు శ్రీయుతులు కె. చిత్తరంజన్, కె. వి. సురేంద్రనాథ్, ఐ. ఎన్. టి. యు సి. నాయకులు శ్రీయుతులు సి. యం. స్టీఫెన్, యస్. వరదరాజన్ నాయర్‌లు నిన్న యిక్కడ సంయుక్తంగా ఏర్పాటు చేసిన పత్రికా గోష్ఠిలో ఈ విషయాన్ని ప్రకటించారు.

ట్రేడ్ యూనియన్ హక్కులను ఉల్లంఘిస్తున్న ప్రభుత్వ చర్యకు అసమ్మతిగా నిరసన దినాన్ని జయప్రదం చేయడానికి ముందుకు రావలసిందిగా ఇతర కేంద్ర ట్రేడ్ యూనియన్ లన్నింటికి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్న రవాణా ఉద్యోగుల సమ్మెను భగ్నం చేయాలని, దొంగ ఉద్యోగులను పనిలో చేర్చుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వారు ఖండించారు. దేశంలో అంగీకృత ట్రేడ్‌యూనియన్ హక్కులకు ఇది ప్రమాదకరమైనదన్నారు.

రోడ్డు రవాణా కార్పొరేషన్‌లోని మెకానికల్ స్టాఫ్‌తోసహా 80-85 శాతంమంది వీరోచిత సమ్మె పోరాటంలో పాల్గొంటున్నారని, సమ్మెప్రారంభమైన డిసెంబరు 20 నాటినుండి వివిధ డిపోలవద్ద జరిగిన వసూళ్లను బహిరంగంగా ప్రకటించమని కార్పొరేషన్ యాజమాన్యాన్ని, రవాణా మంత్రిని వారు సవాలు చేశారు.

సమ్మెను విచ్ఛిన్నంచేయడానికి మార్క్సిస్టు పార్టీకి చెందిన రవాణా మంత్రి శ్రీ ఇంచిచ్చి బావా కోర్కెను పురస్కరించుకొని పోలీసులు విపరీతంగా రహస్యంగా దౌర్జన్యం చేసుకుంటున్నారని వారు విమర్శించారు. సమ్మె చేస్తున్న కార్మికులను బెయిలుకుకూడా అనుమతిలేని సెక్షన్‌లక్రిందఅరెస్టు చేయడాన్ని ఖండించినారు.

సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి దొంగ ఉద్యోగులను పనిలో చేర్చుకొనడం ఐక్య సంఘటన ఎన్నికల ప్రతిపక్షం కూడా ఉల్లంఘించడమేనని శ్రీ కె. వి. సురేంద్రనాథ్ చెప్పారు. ఆయన కమ్యూనిస్టుపార్టీనాయకులు కూడాను.

పాతపగలు తీర్చుకొనేయత్నం

అత్యవసర సర్వీసుల ఆర్డినెన్సుపై శ్రీపాద లక్ష్మీనరసింహం విమర్శ

విజయవాడ, డిసెంబరు 29

నెల్లూరు 10 నాటి సమ్మెను నిషేధించటానికిగాను ప్రభుత్వం జారీ చేసిన అత్యవసర సర్వీసులకు సంబంధించిన ఆర్డినెన్సు (1968) తంతి-తపాలాశాఖకు చెందిన పలువురు అధికారులు, ఉద్యోగులపై తమకున్న పాత పగలను సాధించుకొనటానికి వినియోగపడుతోందని అఖిలభారత తంతి-తపాలా ఇంజనీరింగు ఉద్యోగుల యూనియన్ మూడవ తరగతి (ఆంధ్రశాఖ) అధ్యక్షులు శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం తన ప్రకటనలో పేర్కొని, అధికారుల యీ పక్షపాత నిరంకుశ, ఏకపక్ష శిక్షణా చర్యలను ప్రజలు ఖండించాలని కోరుతూ యీ క్రింది విజ్ఞప్తి చేశారు :

ఉదాహరకు మండపేట ఎక్స్ఛేంజిలో రాజమండ్రి టెలిగ్రాఫ్ డివిజన్ ఇంజనీరు 5 గురు ఉద్యోగులపై క్రిమినల్ నంబరుగ కానుకలు అన్నట్లు సస్పెన్షన్ ఆజ్ఞలను జారీ చేశారు. ఆ ఆజ్ఞలన్నీకూడా "శ్రీ....గారిపై కేసుపెట్టాలని తలబడుతున్నది. కాబట్టి" అంటూ ప్రారంభమైన రూల్సు నెక్లన్లు పేర్కొన బడుతున్నాయి. వారిమీద ప్రత్యేకమైన కేసులు లేవు పోలీసుల కంప్లెయింట్లు లేవు. అఖిలభారత తంతి-తపాలా ఇంజనీరింగు మూడవ తరగతి ఉద్యోగులపై ఆర్డినెన్సు మేరకు కేసులు పెట్టడాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిషేధించి ఉన్నది. కాబట్టి, పోలీసు కంప్లెయింటులేకపోయినా, క్రిమినల్ కేసు పెట్టాలని "తలబడుతోంది" అన్న సాకుతో ప్రత్యేకించి కొందరి ఉద్యోగులపై అధికారి తనకు తానై కొన్ని శిక్షలు విధింపటానికి పూనుకుంటున్నారన్నమాట. పైపైన చదువు 19సమ్మెలో అనేకమంది ఉద్యోగులు పాల్గొనగా అందులో కొందరిని "ఎంతకాస్త" శిక్ష విధింప పూనుకోటంలోగల ఆంతర్యం సులభగ్రాహ్యమే.

దురదృష్టవశాత్తు యిటువంటి ఘటనలే యితరచోట్లకూడా జరుగుతున్నాయి. ఉదాహరణకు గుంటూరులో యిద్దరు ఉద్యోగులను వారిపై "క్రిమినల్ కంప్లెయింట్లున్నందున" సస్పెండుచేశారు. పోలీసులు అటువంటి కంప్లెయింటును పెట్టకపోయినా, గుంటూరు టెలిగ్రాఫ్ డివిజన్ ఇంజనీరు మాత్రం వారిని సస్పెండుచెయ్యడానికి పూనుకున్నారు.

వ్రజరందరూ అధికారుల యిటువంటి నిర్హేతుక నిరంకుశ చర్యలను ఖండించారని.

Catch Up with Tomorrow

Success tomorrow often depends on the decisions you take today. A vital decision you can take now is to visit Leipzig Fair. At Leipzig you can see what's new from all the world in your trade or industry, see the latest techniques and the latest designs, hear of the newest trends, examine at your leisure the competing products of East and West. At Leipzig Fair you can do business for today and make decisions for tomorrow. Leipzig Fair, centre of trade in capital equipment and consumer goods, 800 years old and as modern as the hour, reflects the economic & industrial achievements of the German Democratic Republic, and attracts exhibitors from more than 60 nations.

LEIPZIG TRADE FAIR
GERMAN DEMOCRATIC REPUBLIC
2nd/11th March 1969
31st August/7th September 1969

Fair cards and information about travel to Leipzig obtainable from Leipzig Fair Agency, P.O.B. No. 1993, Bombay-1, D-7, Nizamuddin East, New Delhi-13, 34-A, Brabourne Road, Calcutta-1, No. 6, First Cross Boag Road, Madras-17, or at the GDR State frontier.

SOVIET TEXT BOOKS
SCIENCE & TECHNOLOGY

ONLY METRIC SYSTEM USED

Popular Prices

Most of them prescribed or Recommended by the INDO - SOVIET Text Book Board

Theoretical Physics	Kompaneyets	pp 550	10-80
The Structure of Atoms and Molecules	Kondratyev	544	5-40
Hand book of Elementary Physics	Koshkin	214	4-20
Controduction to Physics	Kitaigorodsky	719	9-60
Theory of Elasticity	Filionenko-Borodich	378	7-20
Quantitative Analysis	Alexeyev	491	8-40
Organic Chemistry	Pavtov and Terentyev	592	3-40
Text book of General Chem stry	Nekrasov	480	7-20
Higher Mathematics	I. Suvorov	310	7-20
Problems in Mathematical Analysis	Demidovich	400	7-20
General Geology	Lange	300	5-40
Reclemative Social Science	Plyusnin	393	7-20
General Metallurgy	N. Sevryukov & others	545	7-00
Metallurgist's Hand book	A. Group of authors	224	6-50
Fundamentals of Electrical Engineering	M. Kuznetsov	460	7-20
Power Stations and Sub-stations	L. Baptidanov & V. Taracev	452	7-20
Mine Electrician	Y Mikheyev & Podbizovich	465	7-20
Materials for Eletrics Engineering	B M. Tarayer	200	4-50
Electric slag Welding	B. Paton	365	7-20
Heat Treatement of Metals	B. Zakharov	311	7-20
Heat Treatement	Kamenichny	275	3-60
Production of Ferro-Alloys	Piss	283	6-80
Open Hearth Practice	Bornatsky	340	7-20
Gas Welding & Cutting	Glizamenenko	430	7-20
Materials Handling Equipment	Rudenko	335	7-20
Building Construction Drawing	P. Sarasukov	302	6-00
Conveyers and Relate d Equipment	V. Dyachkov & V. Spivakovsky	375	7-20
Structural Design of Sea Going Ships	N. Barabanov	461	7-20
Marine Power Plant	P Akimov	580	8-40
Marine Auxiliary Machinery and Systems	M. Khetagurov	498	7-20
Mathematical Costrol Machines	A. Lasktov	380	7-20
Essentials of CrystallograPhy	Y. Flint	226	5-40
A Course of Mineralogy	A. Betekhtin	643	9-60

POSTAGE EXTRA

VISALAANDHRA PUBLISHING HOUSE,
Eluru Road Centre :: VIJAYAWADA - 2

VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar :: HYDERABAD.

ADMARK

రేడియో

మంగళవారం డిసెంబరు 31

శక 1890 ⊙ పుష్య 9

విజయవాడ

357.1 మీ 840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు: 6.10 భక్తిరంజని: అన్నమాచార్య కీర్తనలు - తమిళ ప్రాంతపు దేశభక్తి గీతము; 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పొలం పనులు: 7.00 తె. వా: 7.15 పాలగుమ్మి నాగమణి-వీణ; 7.45 సంగీత శిక్షణ (జూనియర్లకు): 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 దినపత్రికల సమీక్ష; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వనితావాణి - శ్రీల కార్యక్రమం; 1.30 అం. వా: 1.40 విరామ సంగీతం; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 పసిడి పంటలు: 2.10 ప్రసార సమాప్తి.

సాయంత్రం. 5.30 పాలగుమ్మి నాగమణి-వీణ; 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 పురాణ కాలక్షేపం (రామాయణము నుండి) 6.30 చిత్రతరంగిణి: 7.00 తె. వా: 7.15 వంట సీమలు: 7.45 రేడియో వార్తావాహిని: 8.00 ఆంగ్లం: 8.15 ఫీ. రిలే: 8.25 గాననుధ: 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 నాగార్జునకొండ మ్యూజియం డాక్యుమెంటరీ రూపకం; 9.30 సంగీతోత్సవం (మ. రిలే): 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం 6.30 వందేమాతరం: 6.40 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 వి. రిలే: 7.45 సంకీర్తనం: 7.55 సూక్తిముక్తావళి: 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 విజయవాడరిలే: 9.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము. 1.00 వనితావాణి: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం. 5.55 స్థానిక ప్రకటనలు. 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైద్రాబాద్ - కడప నుండి మాత్రమే): 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి: 7.00 తె. వా: 7.15 సంగీతోత్సవం: 8.30 వార్తా వాహిని; 8.45 మీరు కోరిన పాటలు: 9.00 అం. వా: 9.15 వి. రిలే: 9.30 సంగీతోత్సవం: 11.30 అం. వా: 11.35 వాతావరణ సూచన - జన గణ మన - సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)
సా॥ 5.55 నుండి రాత్రి 11.35 వరకు

శనివారములు మాత్రము
సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥5.55 నుండి రాత్రి 11.35 వరకు

హైద్రాబాద్ (బి)

283 మీ. (1060 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం: 6.40 అం. వా: 6.45 సుగం సంగీత్: 7.00 శంకరరావు-సితార్: 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 ఖలీఫా గులాం హుస్సేన్ - తబ్లా: 2.10 ఉ వా: 2.20 ఖలీఫా గులాం హుస్సేన్ - తబ్లా: 2.30 స్త్రీల కార్యక్రమం (హిందీ) 3.00 సమాప్తి.

రాత్రి. 8.00 ప్రసంగం (హిందీ): 8.15 రేడియో న్యూస్‌రీల్: 8.25 అలి అక్బర్ ఖాన్ - సరోద్: 8.45 హిం. వా: 9.00 చిత్రపట్ సే. 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము: 10.00 శంకరరావు-సితార్: 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం.మంగళ ధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీతమంజరి-సిస్టర్ సారా నోరోజి. టి. ఎ మోతీనాథ్. 7.30 వాద్య సంగీతం: 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 ప్రసారసమాప్తి.

(211.3 మీ 1420 కి. సై)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్యసంగీతం: 1.30 అం వా: 1.40 వాద్యగోష్ఠి: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)

సాయంత్రం: 6.30 పాశ్చాత్యసంగీతం: 6.00 అం.వా: 6.05 ప్రాంతీయ యెయిదిగన్: 6.15 కార్యక్రమ వివరణ: 6.30 పుస్తక పరిచయము - జి సాంబశివరావు: 7.00 తె వా. 7.15 సంగీతోత్సవము (మద్రాస్ నగరంలో జరిగిన సంగీత కచేరీనుండి కొన్ని ఘట్టాలు). 8.30 చిత్రగానం: 9.00 అం వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 పాశ్చాత్య సంగీతం: 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

SOVIET UNION Illustrated Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00

SOVIET WOMAN Monthly Magazine — 1 - Year 5.00; 2 - Year 7.00; 3 - Year 10.00

MOSCOW NEWS Weekly Newsmagazine — 1 - Year 4.50; 2 - Year 7.00; 3 - Year 9.00

SPORT in the USSR Sports Monthly — 1 - Year 4.00; 2 - Year 6.00; 3 - Year 8.00

soviet Film Screen Monthly — 1 - Year 8.00; 2 - Year 12.00; 3 - Year 16.00

Culture and LIFE Cultural Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00

INTERNATIONAL AFFAIRS Foreign Affairs Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00

SOVIET LITERATURE Literary Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00

New TIMES Political Weekly — 1 - Year 6.00; 2 - Year 9.00; 3 - Year 12.00

Subscription Campaign

GIFT
12-sheet multi-coloured calendar 1969 depicting Folk Dances of the USSR. 2-year and 3-year subscribers will receive, in addition, calendar for 1970 and 1970, 1971 respectively. Calendars limited, subscribe early to avoid disappointment.

COMPETITION — 1969

	GIFT
Collectors of 50 to 250 subscribers	A Diary for 1969
Collectors of 251 to 500 subscribers	Alarm Clock
Collectors of 501 to 800 subscribers	Electric Shaver
Collectors of 801 to 1500 subscribers	Wrist Watch
Collectors of 1501 to 2500 subscribers	Camera
Collectors of above 2500 subscribers	Transistor Radio

FOR TOP COLLECTORS : Ten day's Free Trip to the USSR
All the above collectors will receive, in addition, a Diary for 1969.

SUBSCRIBE NOW

A WINDOW ON THE SOVIET UNION

ADMARK

Visalaandhra Publishing House
Eluru Road Centre :: Vijayawada-2
Visalaandhra Book House
Sultan bazar :: Hyderabad

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: పేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : సంతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4.